విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 28 ఆగస్టు 2024 | 8 పేజీలు

ప్రజా వ్యతిరేక విధానాలపై
పోరాటాలు

-నేడు భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
-సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై దశలవారీ పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్ లో సీపీఐ జిల్లా సమితి సభ్యుల సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.ఆదేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశ అనంతరం జంగాల అజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అక్రమంగా కొల్లగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ పోరంబోకు, చెరువు పోరంబోకు, అసైన్డ్ భూములలో గత 15, 20, 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ దాసరిభవన్‌లో జరిగే భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సదస్సుకు జిల్లా నుంచి భారీగా భూ బాధితులు తరలివెళ్ళాలని పిలుపునిచ్చారు. అధిక ధరలకు -మిగతా 2 లో ...

కిడ్నీ బాధిత ప్రాంతాలకు
కృష్ణాజలాలు సరఫరా చేయాలి

'ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్ర'లో దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లాలో కిడ్నీ బాధిత ప్రాంతాలకు కృష్ణాజలాలు పంపిణీ చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్లోరైడ్, సిలికాన్ కలిసిన నీటిని తాగటంతో ఏ.కొండూరు. గంపలగూడెం మండలాల ప్రజలు కిడ్నీ వ్యాధుల బారినపడుతున్నారు. ఈ నేపథ్యంలో దోనేపూడి శంకర్ ఆధ్వరంలో 'ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్ర' చేపట్టారు. ఈ యాత్రను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మంగళవారం ఏ.కొండూరు సెంటర్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. కృష్ణానది చెంతన ఉన్నవారికి మంచినీళు లేకపోవటం దారుణం అన్నారు. దోనేపూడి శంకర్ మాట్లాడుతూ 50 కోట్లతో కృష్ణాజలాలను పైపులైన్ ద్వారా మంచినీటిని సరఫరా చేస్తామని చెప్పిన ప్రభుత్వచేతలు ముందకు సాగలేదు. కృష్ణాజలాల ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ "జలజీవన్ మిషన్" నుండి పచ్చజెండా ఊపినా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించక పోవుటం వలన అడుగుముందుకు సాగలేదన్నారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నం ప్రాంతాలల్లో 2000 చిన్న తరహా, మధ్యతరహా, -మిగతా 2 లో ...

ఇసుక స్టాక్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

వివరాలు 8 లో ...

మాచర్లలో తనపై జరిగిన దాడిపై బుద్ధావెంకన్న ఫిర్యాదు

వివరాలు 6 లో ...

విద్యుద్ఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

వివరాలు 2 లో ...

భూ బాధితుల రాష్ట్ర సదస్సును
జయప్రదం చేయాలి

సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి తాతయ్య పిలుపు

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : ఈనెల 28వ తేదీ జరుగుతున్న భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి తాతయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మచిలీపట్నం మోదుమూడి శ్రీహరిరావు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భూబకాసురుల ఆక్రమణలు పెరిగిపోయాయని, రాజకీయ నాయకులు, ధనవంతులు వందల ఎకరాలు కబ్జాలు చేస్తుంటే, పేదలు మాత్రం నిరుపేదలుగానే మిగిలి పోతున్నారని, పేద ప్రజలు గుడిసెలు -మిగతా 2 లో ...

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పరిశ్రమల్లో ప్రాణ, ఆస్తి నష్ట నివారణకు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ కంపెనీ యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ హాల్లో మంగళవారం మద్యాహ్నం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ అద్యక్షతన జిల్లా పరిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. జిల్లాలోని పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యి ఆయా కంపెనీలు పాటిస్తున్న భద్రత ప్రమాణాలపై కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కంపెనీ పనిచేసే కార్మికులు, ఉద్యోగులు వ్యక్తిగత రక్షణ పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. కంపెనీ మార్గదర్శకాల ప్రకారం గ్లౌస్‌లు, గౌన్‌లు, షూకవర్‌లు హెడ్ కవర్‌లు, మాస్కులు, రెస్పిరేటర్‌లు, కంటిరక్షణ, ఫేస్ షీల్డ్‌లు వంటి రక్షణ పరికరాలు కలిగి ఉండాలని, ప్రమాద సంకేతాలు పరిశ్రమలో అన్ని ప్రదేశాల్లో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే చేరువిధంగా ఏర్పాటు చేసి ఉండాలని సూచించారు. కంపెనీ అబివృద్ధి చెందాలంటే కార్మికుల భద్రతే ప్రధానమని అన్నారు. జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశానికి సంబందించి ఎజెండా అంశంపై అధికారులతో చర్చించారు. వీరపనేనిగూడెం, -మిగతా 2 లో ...

30న నరసరావుపేటలో సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన

స్థల పరిశీలన చేసిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: ఈ నెల 30న పల్నాడు జిల్లాలోని నరసరావుపేట మండలం, కాకాని వద్దనున్న జేఎన్టీయూ క్యాంపస్‌కు సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు వన మహోత్సవం సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకానున్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అటవీశాఖ అధికారి రామ చంద్రరావు, ఆర్డీవో శ్రీదేవిలు జేఎన్టీయూ యూనివర్సిటీలో ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు, ముఖ్యమంత్రి రాక కోసం హెలిపాడ్‌ను సభాస్థలిని ఏర్పాట్లను పరిశీలించారు. జేఎన్టీయూ యాజమాన్యంతో చర్చించారు. సభాస్థలిని, హెలిపాడ్‌ను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ వేణుగోపాల్, ఆర్అండ్‌బి అధికారులు, అటవీ శాఖ అధికారులు, జేఎన్టీయూ కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

వ్యతిరేకంగా సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు జరిగే ప్రచారాందోళన కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నిర్వహించాలని, 6న గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగే జిల్లా స్థాయి ధర్నాలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రభుత్వాలు తీసుకువస్తున్న విధానాల వలన విద్యుత్ వినియోగదారులు వీధిన పడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు విద్యుత్ చార్జీల భారాలు ప్రజలపై వేసి మరోవైపు స్మార్ట్ మీటర్ల పేరుతో అదానికి ప్రజల ఆర్థిక పరిస్థితులను బలిచ్చే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లు అన్ని విద్యుత్ కేంద్రాలకు చేరుకున్నాయని, వీటివలన గృహ, వాణిజ్య, రైతు ఇలా అన్ని వర్గాల వినియోగదారులపై పిడుగుపాటు తప్పదని అన్నారు. గుజరాత్ పెట్టుబడిదారులకు దేశాన్ని ఫలహారంగా ఇస్తున్న మోదిని చూస్తుంటే ఈయన గుజరాత్‌కు ప్రధానా లేక దేశానికి ప్రధాన అని సందేహం కలుగుతోందన్నారు. గతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు నేడు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లను బిగిస్తే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల సత్యనారాయణ, మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్ కుమార్, పచ్చల శివాజీ, షేక్ వలి, బందెల నాసర్ జీ, ముప్పాళ్ళ శివ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

వేసుకుని నివసిస్తున్న భూమిపై కూడా కబ్జాదారులు కన్ను పడి వాటిని ప్రభుత్వ పరంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని, అలా కాకుండా పేదలునివసిస్తున్న భూమికి వారి పేరునపట్టాలు ఇవ్వాలని, జిల్లాలో 1,86,367 ఎకరాల ప్రభుత్వభూమి 52,880 ఎకరాలు అసైన్డ్ భూమి ఉందని మండలాల వారీగా మచిలీపట్నం 34,454 ఎకరాలు నాగాయలంక 26,516 కోడూరు 20,675 కృత్తివెన్ను 15,878 అవనిగడ్డ 6,190 ఘంటసాల 6052 మోపిదేవి 4,813 పెడన 3,934 బంటుమిల్లి 3,789 గూడూరు 2,916 చల్లపల్లి 335 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, వాటిని తీరప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకారులు, ఇతర చేతివృత్తుల వారికి, కుటుంబానికి ఎకరం భూమి చొప్పున ఇవ్వాలనే డిమాండ్లతో ఈనెల 28వ తేదీన విజయవాడలో జరుప తలపెట్టిన రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, పట్టణ కార్యదర్శి ఓ ఎల్ రావు, పత్రికారంగ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

మల్లవల్లి, చల్లపల్లి వంటి ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సింగిల్ విండో పద్ధతిపై అనుమతులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాసరావు, ఏపిఐఐసీ జిల్లా జోనల్ మేనేజర్ మధు, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిఆర్డీఓ జెడి.ధనుంజయ రెడ్డి, డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఏపీస్పీ ప్రసాద్, లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ఆషారాణి పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి

నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం విభాగ సిబ్బందితో మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ సమావేశం నిర్వహించి, అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. అర్జీల పరిష్కారంలో సరైన విధానాలు అనుసరించేలా అధికారులను చైతన్య పరచాలన్నారు. జిల్లాకు సంబంధించి వచ్చిన అర్జీలు పి జి ఆర్ ఎస్ వెబ్‌సైట్లో పరిశీలించి సంబంధిత ప్రభుత్వ శాఖలు పరిష్కరించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ డీఆర్ఓ శ్రీదేవి, కలెక్టరేట్ గ్రీవెన్స్ పర్యవేక్షకులు బేగ్, కలెక్టరేట్ మీకోసం విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులపై వివక్ష తగదు



విశాలాంధ్రబ్యూరో,మచిలీపట్నం : హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు తగదని అంకిత సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ టి అరుణ్ కుమార్ అన్నారు. శనివారం గుడివాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగిన మీకు తెలుసా? అనే అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా వారితో ఎలా కలిసి జీవించాలి? ఎలా వస్తుంది? ఎలా వ్యాపించును? వ్యాధి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి! క్షయ వ్యాధిగురించి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి, హెచ్ఐవి/ ఎయిడ్స్ ఆక్ట్ 2017. ఏ ఆర్ టి మందులు, టోల్ ఫ్రీ నెంబర్1097 గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిబ్బంది రెండు నెలలు ప్రోగ్రాం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర బాబు, కాలేజ్ సిబ్బంది, అంకిత సంస్థ ఏఎన్ఎం జి లావణ్య, కార్యకర్తలు కె లక్ష్మీ సరోజినీ, కే పార్వతి, బి లలిత, బి నాగ మారుతి, సిహెచ్ క్రాంతి, ఎం రాజమ్మ,డి జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ బాధిత ప్రాంతాలకు కృష్ణాజలాలు సరఫరా చేయాలి

భారీ పరిశ్రమలు ఉన్నాయి. వీటి నుంచి వెలువడే వాయు కాలుష్యం ప్రజల ఆరోగ్యాన్ని హరించివేస్తుందని, ఎన్‌టీటీపీఎస్ నుండి వెలువడే బూడిదతో ప్రజలు సహజీవనం చేసున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లైనా లేదన్నారు. పాదయాత్ర చీమలపాడు గ్రామంలో మధ్యాహ్న భోజన విరామం అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నుంచి తిరిగి ప్రారంభమైయింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, తూము కృష్ణయ్య, వల్లంకొండ బ్రహ్మం, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్నీడి యల్లమందారావు, చుండూరు వెంకట సుబ్బారావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లంకా గోవింద రాజులు, షేక్ సుభానీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కారేపు కార్తీక్, కేవీ.భాస్కరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జేఎం.సుబ్రహ్మణ్యం(శర్మ), ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు పంచదార్ల దుర్గాంబ, జిల్లా ప్రధాన కార్యదర్శి బంకా ఝాన్సీ లక్ష్మి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుట్టి రాయప్ప, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కొట్టు రమణారావు, చేతివృత్తి దారుల సంఘం రాష్ట్ర నాయకులు తాడి పైడియ్య, కౌలు రైతు దారుల సంఘం జిల్లా నాయకులు పెయ్యల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు మాలపాటి ఉదయ్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు షేక్ ముబిన్, షణ్ముఖ, షేక్ యాసీన్, యూనిస్, సింగంశెట్టి మోహన్ ప్రసాద్, సీపీఐ ఎ.కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్, విస్సన్నపేట మండల కార్యదర్శి త్యాగరాజు,గంపలగూడెం మండల కార్యదర్శి సాంబయ్య, విజయవాడ రూరల్ మండల కార్యదర్శి ఉప్పె నరసింహారావు, సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కిడ్నీ బాధితులు పాదయాత్రలో కొనసాగుతున్నారు. పాదయాత్ర రాత్రికి మైలవరం చేరుకుంది.

ఆకట్టుకున్న కళారూపాలు: ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర కోశాధికారి, ఆర్.పిచ్చయ్య, శర్మ ఆలపించిన అభ్యుదయ గీతాలు ఉత్తేజితులను చేశాయి. జిల్లా నాయకులు కేవీ భాస్కరరావు, దోనేపూడి సూరిబాబు, చిన్నప్ప, ఎస్.రంగారావు ప్రదర్శించిన లఘు నాటికలు ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి కళాకారులచే రూపొందించిన కళారూపాలు, విప్లవ గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

రెండవ రోజు పాదయాత్ర వివరాలు: 28వ తేది బుధవారం, ఉదయం 9.00గంటలకు మైలవరం నుండి బయలుదేరుతుంది. పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సాయంత్రం 5:00గంటలకు ఇబ్రహీంపట్నంలో జరిగే పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పాల్గొంటారు. రాత్రికి గొల్లపూడికి చేరుకుంటుంది.

దేశాభివృద్ధిలో ఛార్టెడ్ అకౌంటెంట్ల పాత్రకీలకం

- అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు సన్నాహాలు

-ఐసిఎఐ జాతీయ అధ్యక్షులు రంజిత్ అగర్వాల్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : దేశ ఆర్థిక వ్యవస్థలో ఛార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర కీలకమని, ఆంధ్ర రాష్ట్రం అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో ఐసిఎఐ ఇనిస్టిట్యూట్ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సిఏ రంజిత్ కుమార్ అగర్వాల్ అన్నారు. ఐసిఎఐ విజయవాడ బ్రాంచి ఆధ్వర్యంలో రామ్నగర్ సిపిఐ స్టడీ సర్కిల్ ప్రారంభోత్సవం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రంజిత్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఐసిఏఐ అనేది ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద అకౌంటింగ్ ప్రొఫెషనల్ బాడీగా ఉందని తెలిపారు. 1949లో ఐసిఎఐసంస్థ ప్రారంభమైందని ప్రస్తుతం 75 సంవత్సరాల వేడుకలను జరుపుకుంటుందని అన్నారు. 1600 మంది సభ్యుల నుండి నేడుదేశవ్యాప్తంగా 4లక్షలమందికి పైగా సభ్యులు ఉన్నారని తెలిపారు. రానున్న కాలంలోమరిన్ని స్టడీసర్కిల్స్ ను ప్రారంభించి సిఏ కోర్సును ప్రతి విద్యార్థికి అందుబాటులోకి వచ్చే విధంగా చేస్తున్నామన్నారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఇతరదేశాలలో కూడా 50 శాఖలు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 42వేల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిఎఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు ముప్పాల శ్రీధర్, ప్రసన్నకుమార్ మరియు రామానగర్ స్టడీ సర్కిల్ కన్వీనర్ సిహెచ్ అమరుధీర్ మరియు ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అడివి శివ ప్రసాద్ పాల్గొన్నారు.

విక్రయ రుసుములను తగ్గించిన అమెజాన్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అమెజాన్ ఇండియా తమ మార్కెట్‌ప్లేస్‌లో బహుళ ఉత్పత్తుల విభాగాలలో విక్రయ రుసుములపై గణనీయమైన తగ్గింపును ప్రకటించింది. సెప్టెంబరు 9 నుండి ఇది అమలులోకి వస్తుంది. ఫీజు తగ్గింపులు రాబోయే పండుగ సీజన్‌కు సిద్ధమవుతున్న విక్రేతలకు సకాలంలో ప్రోత్సాహాన్ని అందిస్తాయి. ఫీజులను తగ్గించడం ద్వారా, అమెజాన్ అన్ని పరిమాణాల విక్రయదారులతో తన భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది అమెజాన్ డాట్ ఇన్ లో విక్రయదారులు తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరించుకోవడానికి, వారి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ మార్పులతో, అమెజాన్ ఇండియాపై వున్న విక్రేతలు వివిధ ఉత్పత్తుల విభాగాల్లో 3 నుండి 12 శాతం వరకు విక్రయ రుసుము తగ్గింపు నుండి ప్రయోజనం పొందుతారు.

నేటి నుండి విద్యార్థులకు ఎఫ్ఏ-1 పరీక్షలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సెల్ఫ్ అసెస్మెంట్ మోడల్ పేపర్ (ఎస్.ఏ.ఎం.పి-1) లుగా ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తున్నారని ఎమ్మీఓ -1 ఐ.పద్మారాణి, ఎమ్మీఓ 2 శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుంచి సెప్టెంబర్ 4వరకు రోజుకి ఒక సబ్జెక్టు చొప్పున పరీక్షలు జరుగుతాయని,ఒకటి నుంచి ఎనిమిదో వ తరగతి వరకు క్లాస్ బేస్ అసెస్మెంట్ పద్ధతిన ఓఎంఆర్ తోను, తొమ్మిది,పది తరగతుల కు రెగ్యులర్ పద్ధతిలో నాన్ సిబిఐ విధానంతో పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

విషజ్వరాలపై ముందస్తు జాగ్రత్తలు : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : రాష్ట్రంలో విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ అప్రమత్తమయ్యారు. మంగళవారం గన్నవరంలోని క్యాంప్ కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఎంహెచ్వో గీతా భాయ్ తో సహా అన్ని మండలాల వైద్యశాఖ అధికారులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకొని బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం, యాంటీ లార్వా ఆపరేషన్లు లాంటివి చేయాలని సూచించారు. వైద్య శాఖ పరంగా అన్ని గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని అవసరమైన మందులు అందుబాటులోకి ఉంచుకోవాలని ఆదేశించారు.

విద్యుద్ఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్యుద్ఘాతంతో వ్యవసాయ కూలీ మృతిచెందిన విషాదకర సంఘటన చల్లపల్లి మండలం పాగోలులో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శ్రీపతి వెంకటేశ్వరరావు(33) వ్యవసాయ కూలీగా పనిచేస్తుంటాడు. స్థానికంగా యక్కటి రాఘవ పొలంలో పనిచేసి మధ్యాహ్నం సమయంలో తిరిగివస్తూ ఒంటికి అంటుకున్న మట్టిని కడుక్కునేందుకు సమీపంలో ఆడుతున్న మోటారు వద్దకు వెళ్లి మట్టికడుక్కునే ప్రయత్నంలో ప్రమాదవశాత్తూ విద్యుత్కు గురయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన చుట్టుపక్కలవారు వెంకటేశ్వరరావును చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య నీలవేణి ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చల్లపల్లి ఎస్ఐ పిఎస్సీసుబ్రహ్మణ్యం సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బెల్టు షాపు నిర్వాహకుడికి రిమాండ్

విశాలాంధ్ర-కృత్తివెన్ను : నీలిపూడి గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వచేసి అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పైడిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడని సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడులలో గ్రామానికి చెందిన సాన వీర రాఘవయ్య వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 100 మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా నిల్వచేసిన మద్యం విలువ దాదాపు 14,400 రూపాయలు ఉంటుందని ఆ ప్రకటనలో వివరించారు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లుగా ఎస్ఐ వివరించారు.

28 నుంచి హరికథా పితామహుని జయంతోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ ఆదిభట్ల నారాయణదాసు శిష్య ప్రశిష్య సంఘం, శ్రీ అన్నమయ్య పరివారం, శ్రీ ప్లాంజరి శంకర నారాయణల సంయుక్త ఆధ్వర్యంలో సంగీత సాహిత్య కోవిదులు, బహుభాషా వేత్తలు, మహాకవి సార్వభౌములు, హరికథా గాన వాగామ శాసనులు శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాస వర్యుల 160 వ జయంత్యుత్సవములు ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 1వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుర్రా పద్మనాభశర్మ భాగవతులు, యనమండ్ర వెంకట కృష్ణయ్య లు తెలిపారు. ఈ ఉత్సవములు సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సమీపానగల శ్రీ సీతారామ కళ్యాణమంటపం(శివాలయం ప్రాంగణం)వేదికపై జరుగుతాయని తెలిపారు.

ఆశకు పోయి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆశకు పోయి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని సీఐ కే. ఈశ్వరరావు ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీస్ స్టేషన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త నెంబర్ లనుండి వచ్చే లింకు లను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఎక్కువ మొత్తం లో డబ్బులు చెల్లిస్తామని ఆశ చూపే ఏ విధమైన ప్రకటనలు నిజం కాదని గుర్తించలన్నారు. మనిషి ఆశాను ఆసరాగా తీసుకోని సైబర్ నేరగాళ్ళు తమ కార్యకలాపాలు సాగిస్తుంటారని అలాటి ఆశకు పోయి మోసపోవద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నెంబర్ కు సమాచారం అందించాలి కోరారు. వ్యాపారస్తులు తమ షాపుల వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పి. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అక్రమ మద్యంపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఎస్ఐ గణేష్‌కుమార్ మంగళ వారం తెల్లవారుజామున అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న బొమ్మిడి సామెరు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని పట్టుకుని అతని వద్దనుంచి 20 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొలాటం ఆడుతూ ఒకరి మృతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : కృష్ణాష్టమి పుష్క రించుకుని గూడూరు పంచాయతీమెంబర్, రైస్ మిల్ యజమాని అయిన డొక్కు నాగరాజు(51) పూజలు నిర్వహించి కోలాటం ఆడుతుండగా ఒక్కసారిగా కుప్ప కూలి మృతి చెందారు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈయన దివి ఏరియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు గొరిపర్తి రామారావు పెద్దల్లుడు నాగరాజు ఆకస్మిక మృతి వార్త వినగానే ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, నడకుదురు గ్రామ సర్పంచ్ సురేష్, సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మోదుమూడి అరుణకుమారి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. నాగరాజు అందరితో మమేకమై చిరునవ్వుతో అందర్నీ పలకరిస్తూ గ్రామ సమస్యలను అనేకం పరిష్కరించిన వ్యక్తిగా మంచి గుర్తింపు పొందినారు. రైస్ మిల్లు యజమానిగా రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండేవారన్నారు.

అక్రమాల బాధ్యత 'కూటమి'కి ఉందా లేదా?

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో ప్రజలు గత అయిదేళ్ల పాలనతో విసిగిపోయారు.. అరాచకాలు, అవినీతి, వివాదాలు, కక్ష సాధింపులు, కేసులుతో అంతా రివర్స్ పాలన సాగించారు.. దీంతో ప్రజలు కూటమికి చారిత్రక తీర్పు ఇచ్చారు.ఈ తీర్పు కూటమి ప్రభుత్వంపై బాధ్యత పెంచింది.. అందుకు అనుగుణంగా పరిపాలన సాగించాలి.. గత అవినీతిని బయటకి తీయాలి, అక్రమార్కులను వదిలి పెట్టకూడదు అని బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ తెలిపారు. మంగళవారం హోటల్ ఐలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం చేస్తే ఇప్పటికీ విచారణ పేరుతో సాగదీస్తున్నారు.. అవినీతిలో వాటాలు తీసుకుంటాం అని ఈ ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు ప్రజలతో పాటూ బీసీ యువజన పార్టీ కూడా రోడ్డెక్కి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఇయర్ ఆన్ ఇయర్ 20.8 శాతం డిపాజిట్ వృద్ధిని సాధించిన ఎస్ బ్యాంక్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు ఆరవ అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన ఎస్ బ్యాంక్, మొత్తం డిపాజిట్లలో ఇయర్ ఆన్ ఇయర్ చెప్పుకోదగ్గ రీతిలో 20.9 శాతం వృద్ధిని సాధించింది. ఆర్థిక సంవత్సరం 2025 మొదటి త్రైమాసికం నాటికి ఇది రూ. 2,65,072 కోట్లకు చేరుకుంది. ఈ గణనీయ వృద్ధి, బ్యాంక్‌పై కస్టమర్‌లు ఉంచిన బలమైన నమ్మకం, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. గత నాలుగు సంవత్సరాలలో బ్యాంక్ నమోదు చేసిన విజయవంతమైన టర్న్‌అరౌండ్‌ను ఇది నొక్కి చెబుతుంది. ఇది బ్యాంక్ అమలు చేసిన ఆర్థిక పునాది, కస్టమర్ కేంద్రీకృత వ్యూహాలను కూడా హైలైట్ చేస్తుంది.

రైల్వే ఉద్యోగులకు 'మ్యాన్ ఆఫ్ ది మంత్' సేఫ్టీ అవార్డులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విధి నిర్వహణలో అప్రమత్తతో ఉంటూ రాబోతున్న ప్రమాదాన్ని తక్షణం గుర్తించి సకాలంలో స్పందించి చర్యలు తీసుకున్న విజయవాడ డివిజన్‌లోని ఇద్దరు ఉద్యోగులకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డులను జీఎం అరుణ్‌కుమార్ జైన్ చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం రైల్ నిలయం నుండి ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్-ఆరు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్ఎంలు) కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. జీఎం భద్రత, సమయపాలన,సరుకు రవాణా లోడింగ్ పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డు పొందిన వారిలో దుగ్గిరాల రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ టి.శ్రీనివాసరావు విధినిర్వహణలో ఉండగా లోడ్ చేసిన ఒక గూడ్సు రైలు రెండు వ్యాగన్‌ల నుండి అసాధారణమైన శబ్దం రావటం గమనించి తరువాత వచ్చే పెదవడ్లపూడి స్టేషన్ మాస్టార్‌కు సమాచాం ఇచ్చి నిలివేశారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారిని విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ అభినందించారు.

యుపిఎస్ స్కీమ్ ప్రభుత్వ ఉద్యోగులకు లబ్ధి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర భ్రుత్వం ఇటీవల ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) ప్రభుత్వ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఎంతో ప్రయోజనం చేకురుతుందని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ (డిఆర్ఎం) తెలిపారు.మంగళవారం ఏకీకృత పెన్షన్ పథకం వివరాలు తెలియజేయటానికి డిఆర్ఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ఈ ధకం అమలులోకి వస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్ పథకం ఒక గేమ్ ఛేంజర్ వంటిదన్నారు.ఉద్యోగులకు ఇచ్చిన హామీ పెన్షన్, ద్రవ్యోల్బణం-సూచిక డియర్నెస్ రిలీఫ్,ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రతను అందిస్తుందన్నారు. యుపిఎస్ పాలసీకి మరో బోనస్ ఫీచర్ అయిన సూపర్‌యాన్యుయేషన్ గ్రాట్యుటీకి అదనంగా ఒకేసారి చెల్లింపు ఉంటుందన్నారు.ఈ సమావేశంలో సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ ఆనంద్ కట్టా, సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ ఆఫీసర్ వై.సందీప్,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నుస్రత్ ఎం. మంద్రుప్కర్, తదితరులు పాల్గొన్నారు.

SESHADRI RAO GUDLAVALLERU ENGINEERING COLLEGE

(An Autonomous Institute with Permanent Affiliation to JNTUK, Kakinada)

Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521 356, Krishna District, A.P.

Ph: 08674-273737 / 273888, Mobile: 9848779121

SPOT ADMISSIONS 2024-25

B.Tech (Lateral Entry): Branches CIVIL/EEE/ME/ECE/AI&DS/IOT/CSE(AI&ML)

Spot admission will be conducted into the above courses on 29-08-2024 at 10.00 AM as per the guidelines of the Convener APECET–2024. Interested students should contact the college office along with all original certificates and prescribed tuition fee of Rs.71,500/-. **Candidates admitted under spot admissions are not eligible for tuition fee reimbursement**. For further details, visit www.gecgudlavalleru.ac.in

SRGEC/ADVT/2024, dt. 28-08-2024 Secretary & Correspondent

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

"APPENDIX- IV-A"

[See proviso to rule 8(6)]

స్థిరాస్తి విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 క్రింద స్థిరాస్తి విక్రయం కోసం నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) కి సంబంధించి నిబంధనల ప్రకారం ఇవ్వబడినది. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న ఈ క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా చేయబడినదిఅని సాధారణ ప్రజలకు మరియు రుణగ్రహీతకు, సహ-రుణగ్రహీత మరియు హామీదారులకు నోటీసు ఇవ్వబడినది. సెక్యూర్డ్ క్రెడిటారు **ది.26-08-2024** నాటికి బకాయి **రూ.14,87,857.94 (పద్నాలుగు లక్షల ఎనభైఏడువేల ఎనిమిదివందల యాభైఏడురూపాయల తొంభైనాలుగు పైసలు మాత్రమే)** రికవరీ కోసం **30-09-2024** ఉదయం **గం.10-30** ని॥ల నుండి **గం.11-30** ని॥ల వరకు "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం విక్రయించబడును.తదుపరి వడ్డీ ఇతర ఖర్చులు చెల్లించవలసినదిగా **రుణగ్రహీత, సహ రుణగ్రహీత మరియు హామీదారు శ్రీ కృష్ణ ప్రసాద్ చిరుమామిళ్ళ, శ్రీ చిరుమామిళ్ళ శివయ్య, శ్రీ చిరుమామిళ్ళ అనిల్ కుమార్ మరియు చిరుమామిళ్ళ వరలక్ష్మి** గారిని కోరటమైనది.

రిజర్వ్ ధర: రూ.22,00,000/- (ఇరవై రెండులక్షలు రూపాయలు మాత్రమే) మరియు ప్రథమ ధరావత్తు **రూ.2,20,000/-** (రెండులక్షల ఇరవైవేలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

గుంటూరు, పెదకూరపాడు, కంభంపాడు గ్రామం, సమీప డోర్ నెం.2-88, సర్వే నెం.50/1ఎ2లోని 290.40 చ॥గు॥లు, 245.81 చ॥మీ॥లు, 2613.6 చ॥అడుగులు కలిగిన ఆస్థికి హద్దులు: తూర్పు: బజారులోని ఉమ్మడి దారి, పడమర: పంచాయితి బజారు, ఉత్తరం: ఆర్తిమల్ల సదాశివరావుకు అనుకుని ఎడమవైపు వున్న వర్షపు నీటి స్థలం, దక్షిణం: చిరుమామిళ్ళ సుబ్బారావుకు అనుకుని ఎడమవైపు వున్న వర్షపు నీటి స్థలం.

వేలం జరుగు ప్రదేశం: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్ నెం.54-15-1/2డి, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008, యన్‌టిఆర్ జిల్లా.

విక్రయానికి సంబంధించి మిగిలిన నియమ నిబంధనలు మరియు షరతుల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ ను www.mahindrahomefinance.com సందర్శించగలరు.

తేది: **28-08-2024** మహీంద్ర రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రదేశం: విజయవాడ అధీకృత అధికారి

లోన్ అగ్రిమెంట్ నెం: **XSEMGUN00988196**

బదిలీలు వాయిదా వేయాలి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : వాణిజ్య పన్నుల శాఖలో నెలకొన్న అనిశ్చితిని తొలగించి ఉద్యోగులు బదిలీలు ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ సర్వీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ 1 కార్యక్రమం ముందు మంగళవారం భోజన విరామం సమయంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విజువల్ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ జి అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రబాబు మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖలో గందరగోళ పరిస్థితి నెలకొందని, ఉద్యోగులకు ఎటువంటి అధికారులు లేకుండా చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ అసోసియేషన్ డివిజన్ 2 అధ్యక్షుడు సిహెచ్ దుర్గా ప్రసాద్, డివిజన్ 1 అధ్యక్షుడు టి భాస్కరరావు, ఏపీ సబార్డినేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపట్ల గోపాలకృష్ణయ్య, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామ్‌సంగ్ నుంచి 10 పెద్ద సామర్థ్యపు బెస్పోక్ ఏఐ వాషింగ్ మెషీన్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొత్త శ్రేణిలో 10 పెద్ద పరిమాణ, ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్‌లను సామ్‌సంగ్ విడుదల చేసింది. ఇవి సహజమైన ఏఐ లక్షణాల ద్వారా లాండ్రీని సరళమైన పనిగా మారుస్తాయి. కొత్త, పెద్ద వాషింగ్ మెషీన్లు 12 కేజీల వీలైన పరిమాణంలో, దుప్పట్లు, కర్టెన్లు, చీరలు వంటి పెద్ద లోడ్లను ఒకేసారి ఉతకడానికి వీలుగా కల్పిస్తాయి. సామ్‌సంగ్ ఇండియా యొక్క కొత్త 12 కేజీల ఏఐ వాషింగ్ మెషీన్‌ల శ్రేణి రూ. 52990 వద్ద ప్రారంభమవుతుంది. కొత్త ఆధునిక వాషింగ్ మెషీన్‌లు ఫ్లాట్ గ్లాస్ డోర్ వంటి బెస్పోక్ డిజైన్, ఏఐ వాష్, ఏఐ ఎనర్జీ మోడ్, ఏఐ కంట్రోల్, ఏఐ ఎకోబబుల్ వంటి అధునాతన ఫీచర్‌లతో వస్తాయి.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామ: డోర్ నెం.54-15-1/2డి, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, యన్‌హెచ్-5వ రోడ్డు, విజయవాడ-520008 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU00994178/**1278969, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ చెరుకూరి సురేష్, తండ్రి: అప్పారావు, శ్రీమతి చెరుకూరి గౌరి, భర్త: సురేష్, సర్వే నెం.107/8, సమీప డోర్ నెం.4-5, చర్చి దగ్గర, ముస్తికుంట్ల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీ కొర్రకొప్పుల సంగీతరావు, తండ్రి: లక్ష్మయ్య, డోర్ నెం.1-169-1, చర్చి దగ్గర, పాత తిరువూరు, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235.**డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,31,641/-, **స్వాధీన పరచుకున్న తేది:**22-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, తిరువూరు, ముస్తికుంట్ల, చర్చి దగ్గర, సమీప డోర్ నెం.4-5, సర్వే నెం.107/8లోని 1737 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** పడమర: రోడ్డు, తూర్పు: పగిడిపల్లి శ్రీనివాసరావు గారి ఇల్లు, దక్షిణం: పొట్లూరి భారతి గారి ఇల్లు, ఉత్తరం: నల్లమోతు నరసింహరావు గారి ఇల్లు.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU01080755/**1419265, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ చిరసాని లక్ష్మయ్య, తండ్రి: కనకయ్య, శ్రీమతి చిరసాని కవలమ్మ, భర్త: కనకయ్య, శ్రీమతి బూర్లు సృజన, భర్త: లక్ష్మయ్య, సర్వే నెం.107/8, సమీప డోర్ నెం.1-109, చర్చి దగ్గర, ముస్తికుంట్ల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీ గొల్లమండ్ల మల్లయ్య, తండ్రి: కన్నయ్య, డోర్ నెం.2-140, చర్చి దగ్గర, ముస్తికుంట్ల, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235. **డిమాండ్ నోటీసు తేది:** 16-08-2023, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,64,583/-, **స్వాధీన పరచుకున్న తేది:**22-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, తిరువూరు, ముస్తికుంట్ల, చర్చి దగ్గర, సమీప డోర్ నెం.1-109, సర్వే నెం.107/8లోని 1485 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** పడమర: కారుమంచి వెంకమ్మ గారి ఇల్లు, తూర్పు: ముత్తమాల రామకృష్ణ గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, ఉత్తరం: చిరసాని ముత్తయ్య గారి ఇల్లు.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESTIU00974620/**1244215, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ మాడిపల్లి మధు, తండ్రి: సుదర్శణం, శ్రీమతి మాడిపల్లి కాయిల, భర్త: సుదర్శనం, మాడిపల్లి సుదర్శనం, తండ్రి: వెంకటేష్, సర్వే నెం.775, సమీప డోర్ నెం.8-28, చర్చి దగ్గర, జి.కొట్టూరు, గానుగపాడు, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235, శ్రీ బుదుపుల మల్లయ్య, తండ్రి: దేవయ్య, డోర్ నెం.2-3, చర్చి దగ్గర, జి.కొట్టూరు, గానుగపాడు, తిరువూరు, కృష్ణా, ఎ.పి-521235. **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.2,05,201/-, **స్వాధీన పరచుకున్న తేది:**22-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కృష్ణా, తిరువూరు, గానుగపాడు, జి.కొట్టూరు, చర్చి దగ్గర, సమీప డోర్ నెం.8-28, సర్వే నెం.775 లోని 1350 చ॥అడుగులు గల ఆస్థికి **హద్దులు:** పడమర: బుదుపుల రాములు గారి ఇల్లు, తూర్పు: రోడ్డు, దక్షిణం: మాడిపల్లి యెహోను గారి ఇల్లు, ఉత్తరం: బుదుపుల అచ్చయ్య గారి భూమి.

స్థలం: విజయవాడ **సం/- అధీకృత అధికారి**

తేది: 22-08-2024 **M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

పాడిరైతుల సంక్షేమానికి నిరంతరం కృషి : చలసాని

విశాలాంధ్ర-బంటుమిల్లి :- పాడిరైతుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి నిరంతరం కృషిచేసి ముందుకు నడిపిస్తానని కృష్ణామిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు అన్నారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం పరిధిలోని బంటుమిల్లి మండలం మల్లేశ్వరం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో రూ.87 వేల విలువ గల నానో మిషన్ ప్రారంభోత్సవం, 2023-24 సంవత్సర సొసైటీ బోనస్ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై బోనస్ రూ.66,750ను 239 మంది

పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ యూనియన్ పాడి రైతులకు అందించే ధర వ్యత్యాసం, కళ్యాణమస్తు,క్షీరభంధు, ప్రతిభా, ఆక్సిడెంట్ కేర్ ట్రస్ట్ పథకాల గురించి మరియు పాడి పశువులకు అందించే పశు భీమా, డీ వార్మింగ్ ,పశు దాణా, కాల్షియం,మినరల్ మిక్సర్ వాడటంతో కలిగే ప్రయోజనాలను పాడి రైతులకు తెలిపారు. యూనియన్ వారు అందించే సెమెన్ ద్వారా పుట్టిన దూడలు మాత్రమే భవిష్యత్ లో ఎక్కువ పాల చార గలిగిన పశువులు గా రైతులకి అధిక లాభాలు ఆర్జించగలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు అర్జా వెంకట నగేష్, గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, సంఘ అధ్యక్షురాలు పెపేటి వీరమ్మ, ఎంపిటిసి సభ్యులు పెపేటి వీరబాబు, సూపర్ వైజర్ చొప్పకట్ల వర ప్రసాద్, సెమెన్ వర్కర్స్ మల్లికార్జున్, అనేష్, వేతన కార్యదర్శి గొర్ల చింతయ్య, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ ఆంధ్రప్రదేశ్-2047పై వర్క్‌షాప్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 'వికసిత ఆంధ్రప్రదేశ్..2047' పై వర్క్ షాప్ నిర్వహించారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 15 శాతం వృద్ధిరేటు పెంపుదలకు తీసుకోవాల్సిన ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ఎండిఓ జి సుధా ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండల స్థాయిఅధికారులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కే శ్రీనివాసరావు, ఈఓపిఆర్డి వీర్ల సీతారామరాజు పాల్గొన్నారు

అభివృద్ధికి సహరించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన వెనిగండ్ల రామును సోమవారం అమెరికలోని అట్లాంటా నగరంలో మీట్ అండ్ గ్రెట్ పేరుతో, ఫ్రెండ్స్ ఆఫ్ రాము అర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాము, సుఖద దంపతులను ఘనంగా సత్కరించారు. గుడివాడ అభివృద్ధికి తాను చేస్తున్న కృషి, ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి తోడుగా భవిష్యత్తులో మీరందరూ సహకరించాలని ఎన్ఆర్ఐలకు రాము విజ్ఞప్తి చేశారు.

సీపీఐ సీనియర్ నేత సుబ్బయ్య మృతి

విశాలాంధ్ర-గూడూరు: పోలవరం గ్రామానికి చెందిన జాగా బత్తుల గంగాసుబ్బయ్య (85) మంగళవారం మృతిచెందారు. సీపీఐ మండల నాయకులు పిచ్చుక సోమేశ్వరరావు ఆయన మరణవార్త తెలియగానే స్థానిక నాయకులతో కలిసి గంగా సుబ్బయ్య నివాసానికి వెళ్లి ఆయన మృతదేహానికి ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో మండల నాయకులుగాను ది పోలవరం రివర్స్ సొసైటీ ప్రెసిడెంట్‌గా పలుమార్లు సేవలందించారని తెలిపారు. బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. సీపీఐ నియోజకవర్గ నాయకులు, చేనేత నాయకులు సంతాపం తెలిపారు.

ఎస్.ఏ.-1 పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : సెప్టెంబర్ 4వ తారీఖు వరకు జరిగే సెల్ఫ్ ఎసెస్ మెంట్ (ఎస్ ఎ-1) పరీక్షలు పాఠశాలల్లో మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొవ్వ మండలంలో సంస్కృతం ప్రధానంగా గల రెండు పాఠశాలల్లో తొలిరోజు విద్యార్థులు సంస్కృతం పరీక్షలను రాసినట్లు పేర్కొంటూ బుధవారం నుంచి మండలంలోని అన్ని పాఠశాలల్లో ఎస్. ఏ-1 పరీక్షలు ప్రారంభమవుతాయని మండల విద్యాశాఖ అధికారి-1 ఎన్. శివశంకరరావువెల్లడించారు.

'వికసిత్ ఆంధ్రా' విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఆంధ్ర ప్రదేశ్ ని అన్ని రంగాల్లో ముందుండే విధంగా రాబోయే ఐదు సంవత్సరాల లో వికశిత్ ఆంధ్రా గా తీర్చిదిద్దాలని ఎంపిడిఓ విఠల్ పాల్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వికశిత్ ఆంధ్రా పై అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, పశువుల అభివృద్ధి, తాగు నీరు, వ్యవసాయం తదితర అంశా లపై ఆయా అధికారులు కు పలు సూచనలను చేశారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయాధికారి ఎస్.గణేష్ రెడ్డి ఎమ్మీఓ. 2 శ్రీనివాస్ పశు వైద్యులు వెంకటేష్, గ్రామాల వెల్ఫేర్ అసిస్టెంట్లు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు సక్రమమైన నడవడిక కలిగి ఉండాలి : సీఐ

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్యార్థులు సక్రమమైన నడవడిక కలిగి ఉండాలని చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు సూచించారు. విజయ క్రాంతి జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ మాట్లాడుతూ సైబర్ మోసాలు, యాంటీ ర్యాగింగ్, సెల్ ఫోన్ వాడకం, ర్యాష్ డ్రైవ్, డయల్ 112 పై అవగాహన కల్పించారు. విద్యార్థులు సక్రమమైన నడవడిక కలిగి ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు పాటించి సన్మార్గంలో నడుచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దుట్ట శివరామ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజి విండ్సర్ నుంచి మొదటి సీయూవీ వెహికల్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : జేస్ డబ్ల్యూ ఎంజి మోటార్ - ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికల్ ను అందుబాటులోకి తెస్తున్నట్లు సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఉప్పు ఎడారులలో ఒకటైన రన్ ఆఫ్ కచ్ లోని 44%శీజ%కి పైగా తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్ఠతను వెల్లడించిందన్నారు. ఈ ఆధునిక ఫీచర్స్ యొక్క ఈ కలయిక ఆచరణీయత పనితీరులో రాజీ లేని ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే భారతదేశపు వినియోగదారులకు ప్రధానమైన ఎంపికగా ఎంజి విండ్సర్ ను మార్చిందన్నారు.అత్యధిక గ్రౌండ్ క్లియరెన్స్ స్పీడ్ బంప్స్, గుంతలు, సమానంగా లేని ఉపరితలాలు పై మెరుగ్గా ప్రయాణించడానికి అనుమతి ఇస్తుంది, సాఫీ మరియు మరింత సౌకర్యవంతమైన డ్రైవ్ ను కేటాయిస్తుందన్నారు.

అంకమ్మ వెండి తాపడంకు రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానంలోని అంకమ్మ తల్లి వెండి తాపడం కు ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా గుంటూరు పట్టణానికి చెందిన గంగపుత్ర సేవా సంఘం వెల్ లాక్ ఫిష్ మార్కెట్ వారు శ్రీ అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడం మనకు పదివేల రూపాయలు విరాళంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొలాది వెంకట రమణ బెజవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థులు తమలోని ప్రతిభకు పదును పెట్టి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కే రామ్మోహనరావు అన్నారు. కాకపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన విజయాలను తెలియజేసే నమూనాలు, పలు అంశాలతో కూడిన ప్రదర్శనను 'కాస్మోక్విజ్' పేరుతో నిర్వహించింది. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ జిల్లాలోని వంద వరకూ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించామన్నారు. ఇస్రో సాధించిన విజయాలను తెలియజేయటంతో పాటుగా వారిలో స్ఫూర్తిని నింపే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో అద్భుతమైన విజయాలను అందుకోవటానికి ఈ విధమైన కార్యక్రమాలు అందగా ఉంటాయన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి అధ్యక్షత వహించారు. ఇస్రో బృందం ఎం అనిల్, ఎం శ్రీనివాసరావు, పీ శ్రీనివాసరావు, ఎస్ కిషోర్‌బాబు కళాశాల పాలకవర్గ కోశాధికారి ఎం హరగోపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ కే రామకృష్ణ, పీఎల్ రమేష్, ఫిజిక్స్ విభాగాధిపతి ఆర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైనీ బాలుర హాస్టల్‌కు ఆర్‌ఓ ప్లాంట్ వితరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం: మచిలీపట్నం గాంధీ నగరంలో ఉన్న హైని బాలుర హాస్టల్ కు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఈడేపల్లి కి చెందిన పోలుగాని అశోక్ జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులు సహకారంతో 20 వేల రూపాయల విలువచేసే ఆర్వో వాటర్ ప్లాంట్ ను వార్డెన్ కు మంగళవారం అందజేసినారు. ఫౌండేషన్ సభ్యులు కనకరాజు ,రమాదేవి, నిరంజన్ రావు, పెద్ది రామకృష్ణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

28న రమణ బాలచంద్రన్ వీణావాద్య కచేరి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ సంగీత కార్యక్రమాలలో భాగంగా ఈనెల 28వ తేదీ బుధవారం సాయంత్రం స్టార్ హాస్పిటల్స్, రామకోటి వార్ల సౌజన్యంతో శ్రీ శివరామకృష్ణ క్షేత్రం శ్రవణ సదన కళావేదికపై రమణ బాలచంద్రన్ వీణా వాద్య కచేరీ జరుగుతుందని సంస్థ ప్రధాన కార్యదర్శి సివి రావు తెలిపారు.

స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులలో రాష్ట్రస్థాయిలో నున్న హైస్కూల్‌కు రెండో స్థానం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: విజయవాడ రూరల్ మండలం నున్నలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు (క్రీడా ప్రతిభా అవార్డు) లభించింది. ఎన్టీఆర్ జిల్లాలో ప్రథమస్థానం సాధించిన నున్న హైస్కూల్, రాష్ట్రస్థాయి అవార్డులలో రెండో బహుమతిని సాధించింది. కాగా, కడప మున్సిపల్ హైస్కూల్ 1,040 పాయింట్లు సాధించడంతో, రాష్ట్రస్థాయి అవార్డులలో ప్రథమస్థానం సాధించగా, నున్న హైస్కూల్‌కు రెండోస్థానం లభించింది. రాష్ట్రంలో మొత్తం 130 పాఠశాలలు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులకు ఎంపికైనట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి విజయరామరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది (2023-24 విద్యా సంవత్సరం) నిర్వహించిన స్కూల్ గేమ్స్‌లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డులు లభించాయి. హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఏటా ఆగస్టు 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం రోజున ఈ అవార్డుల ప్రధానోత్సవం జరగనుంది. నున్న హైస్కూల్ నుంచి మొత్తం 175 మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీలలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారు. ఫలితంగా పాఠశాలకు మొత్తం 1,008 పాయింట్లు లభించడంతో జిల్లాస్థాయిలో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌ను కైవసం చేసుకుంది. నున్న నుంచి 175 విద్యార్థులకు 11 మంది జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో నున్న జడ్పీ హైస్కూల్ ప్రథమస్థానం సాధించగా, పటమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండోస్థానంలో, దుర్గాపురంలోని ఎస్టీవీఆర్ మున్సిపల్ హైస్కూల్, కొత్తపేటలోని ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్ నాలుగో స్థానంలో, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ఐదో స్థానంలో నిలిచాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఫిజికల్ డైరెక్టర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ సృజన, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు ఈ నెల 29న విజయవాడలో జరగనున్న జాతీయ క్రీడా దినోత్సవం రోజున అవార్డులను ప్రధానం చేయనున్నారు.

పంట కోత ప్రయోగంపై శిక్షణ

విశాలాంధ్ర-దాచేపల్లి: పంట కోత ప్రయోగంపై సిబ్బందికి మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహిం చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఏడీఏ శ్రీ కృష్ణ దేవరాయలు, డీవైఎస్‌ఓ ఆయూబ్, స్థానిక ఏఓ పాపకుమారి తదితరులు మాట్లాడుతూ పంట కోత గురించి సమగ్రంగా అవగాహన కల్పించారు.

హెచ్ఐవీ నివారణపై అవగాహన

విశాలాంధ్ర-దాచేపల్లి: మహమ్మారి వ్యాధి హెచ్ఐవీ పై మంగళవారం దాచేపల్లి, నారాయణపురం తదితర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిం చారు. న్యాకో ఆధ్వర్యంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో జోనల్ సూపర్వైజర్ విశ్వేశ్వర, లింకు వర్కర్ అనిల్ కుమార్, క్లస్టర్ లింకు వర్కర్ లీలావతి తదితరులు మాట్లాడుతూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు రాజీనామా

విశాలాంధ్ర-పొన్నూరు: వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు కొల్లేరు శ్రీనివాస రావు తన పదవికి రాజీనామా చేశారు. ఆయన నివాసం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీకి, పట్టణ బీసీ సెల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వైసీపీలో ఒక్క రెడ్డి సామాజిక వర్గానికి మాత్రమే నింపుకొని మిగి లిన వారిని రాజకీయ అవసరాలకు వాడుకొని వదిలేసా రని ఆయన ఆరోపించారు. తమను ప్రత్యర్థి పార్టీలపై లేనిపోని నిరాధార ఆరోపణలు చేయించి మమ్మల్ని పశు వులను చేశారని వాపోయారు. నియోజకవర్గంలో ఉన్న బీసీలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి మనకు న్యాయం చేసే పార్టీలను నమ్ముకోవాలని ఆయన కోరారు.

31న వైశ్యకరణ మహిళా సదసు'

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం స్థానిక నెహ్రూ నగర్, సీతారామ నగర్, భారత్ గ్యాస్ కంపెనీ ఎదురు వికాస తరంగిణి సేవా భవనం నందు వైశ్యకర్మణ విజ్ఞాన వేదిక, దేశీయ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో "వైశ్య కర్మణ మహిళా సదస్సు" నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలియజేశారు. నల్లపాటి వరలక్ష్మి స్మారక ఉపన్యాసం "వైదిక ధర్మచరణం- మహిళల పాత్ర" అంశంపై వేద బ్రహ్మశ్రీ, ఆచార్య టి మోహన్ రావు శర్మ దిశా నిర్దేశం చేస్తారని చెప్పారు. మహిళలతో పాటు పురుషులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలి పారు. నగరంలోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మహిళలు, ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో కోరారు.

విజ్ఞాన్స్‌లో వైభవంగా ఉట్టి ఉత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రీకృష్ణా ష్టమి వేడుకలను పురస్కరించుకుని ఉట్టి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఆనందం ఎక్కడ ఉంటుందో చిన్ని కృష్ణుడు అక్కడ ఉంటారని పేర్కొన్నారు. ఉట్టి ఉత్సవం ఐక్యతకు, సమష్టితత్వానికి ప్రతీక అని తెలిపారు. జీవితంలో ప్రతి విజయా నికి సమష్టి కృషి ఎంతో అవసరమని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఉట్టి ఉత్సవంలో పాల్గొని ఉట్టిని పగల గొట్టారు. ఇప్పటి నుంచే విద్యార్థులు నలుగురితో కలిసిమెలిసి పనిచేయ డాన్ని అలవాటు చేసుకోవాలని సూచిం చారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి ఉత్సవం ఆద్యంతం ఉల్లాసాన్ని నింపింది. దాదాపు 50 జట్లు ఈ ఉట్టి ఉత్సవంలో పాల్గొ న్నాయి. ఒక్కో జట్టులో 12 మంది చొప్పున ప్రాతినిధ్యం వహించి ఉట్టిని కొట్టే వేడుకల్లో పాలుపంచుకున్నారు. 12 మంది పిరమిడ్‌లా ఏర్పడి ఉట్టిని పగులగొట్టిన వైనం అబ్బురపరిచింది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆక ట్టుకోవడంతో పాటు విదేశీ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనం తరం తక్కువ సమయంలో ఉట్టిని పగులగొట్టిన మొదటి మూడు టీమ్‌లకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర, తెనాలి : మదర్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమం తెనాలిలో మంగళవారం జరిగింది. యంగ్ జనరేషన్ వెల్ఫేర్ సొసైటి వ్యవ స్థాపకులు, ఛైర్మన్ షేక్ సాధిక్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి సభలో ఆయన మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవలు అన్నిరంగాల వారికి ఉపయోగపడ్డాయని ఆమె స్మరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. ఆమె ఆశయాలు నేటి యువతరం కూడా తప్పక పాటిం చాల్సిన అవసరం ఉందని అందుకు అందరూ మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల లో కూడా ఆమె జయంతులు విస్తృతంగా జరుగుతాయని చెప్పారు. పేదలకు సహాయం చేయడంలో తన కృషి కొనసాగిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'శ్రీభగవాన్ ధన్వంతరి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు గోరంట్ల ఇన్నర్‌రింగ్ రోడ్డు భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక ఉన్న శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ (కేరళ పంచకర్మ స్పెషాలిటీస్)నందు ఈ నెల 28 బుధవారం ఉదయం 8.11 నిమిషాలకు 'శ్రీ భగవాన్ ధన్వంతరి విగ్రహ ప్రతిష్ఠ మహో త్సవం జరుగుతుందని ఆయుర్వేద, కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం బొల్లేపల్లి సత్య నారా యణ లలితాంబ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ బొద్దుపల్లి హనుమత్ శర్మ బ్రహ్మత్వమున దీక్షా హోమము-మహాపూర్ణాహుతి ప్రతిష్ఠా కార్యక్రమం జరుగుతుందన్నారు. గుంటూరు పార్లమెంట్ సభ్యులు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, టెలికం శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, గౌరవ అతిథులుగా ఐజీపీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, గుంటూరు మున్సిపల్ కమీషనర్ పులి శ్రీనివాసులు, విశిష్ట అతిథులుగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పాల్గొంటారని డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు వెల్లడించారు.

వెంకటేశ్వరరావుకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న చిర్రావూరు గ్రామానికి చెందిన కాటూరు వెంకటేశ్వరరావుకు, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టీడీపీ చిర్రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా కాటూరు వెంకటేశ్వరరావు నారా లోకేష్‌కి, వీరిశెట్టి శ్రీనివాస రావుకి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు

విశాలాంధ్ర, తెనాలి : పట్టణంలో మంగళవారం కూడా కృష్ణాష్టమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు మహోజ్వలంగా జరిగాయి. ఇస్కాన్ జగన్నాథ మందిరం అధ్యక్షులు సింహగౌరదాస్ కార్యక్రమాలు నిర్వ హించారు. ఉదయం నుండి పూజాది కార్యక్రమాలు కళాక్షేత్రంలో కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికిమూలం భగవంతుడే అయినందున భగవత్ సేవ తప్పనిసరని సూచించారు. మనం చేపట్టే అర్చ నలు, అభిషేకాలు, సంకీర్తనలతో భగవంతుడితో సత్సం బంధం ఏర్పడి ఉత్తమ కర్మలు చేపట్టే అవకాశం ఉంటుం దన్నారు. భగవంతుడికి నిత్యం చేసే సేవ వల్ల మానవజన్మకు సార్థకత చేకూరుతుందన్నారు. శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహిం చారు. కృష్ణ భగవానుని స్మరిస్తూ తాళాల భజనలు, బాలబాలికల నృత్యాలు జరిగాయి. 108 రకాల పిండివంటలతో ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంచె వెంకట్రావు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమ్మలనేని జానకి రామచంద్రరావు, గోపినాథ్, జనార్ధన్‌దాస్ పాల్గొన్నారు.

కేఎల్‌యూలో క్యాన్సర్ డయాగ్నోసిస్ సదస్సు ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి: క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించే టెక్నాలజీ త్వరలో భారత్‌లో అందుబా టులోకి రానుందని మంగళగిరి ఎయిమ్స్ న్యూరో సర్జన్ డాక్టర్ రేఖపల్లి రాజశేఖర్ అన్నా రు. మంగళవారం స్థానిక కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో జరిగిన జాతీయ స్థాయి ట్రెండ్స్ ఇన్ ఎపిజెనిక్స్ ఇన్ క్యాన్సర్ డయాగ్నోసిస్ మరియు థెరఫీ అనే పేరుతో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి క్యాన్సర్ డయాగ్నోసిస్, థెరఫీ గురించి వివరిం చారు. వర్సిటీ ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్.జగ న్నాధరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం.జానకిరామయ్య లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం డాక్టర్ రేఖపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలించడానికి దేశ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారని తెలిపారు. ఎఎన్ఆర్ఎఫ్, కేంద్ర పరిశోధనా సంస్థ అయిన సెర్బ్ ఆర్థిక సహకారంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు.

నేడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కాకుమానువారితోట 5వ లైన్ యానాది కాలనీ స్కూలు సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేడు (బుధవారం) సాయంత్రం 6 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, బహుజన సంఘాలు, రజక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

BAPATLA EDUCATION SOCIETY
BAPATLA-522102, BAPATLA DISTRICT, A.P.

ECET-2024 SPOT ADMISSIONS IN THE FOLLOWING INSTITUTIONS

ECET Spot Admissions will be held on 29.08.2024 at 10.30 A.M. as per the details given below :

College Name	Available Branches
Bapatla Engineering College Ph: 9440730035	CIV, CSE, CSM, CS, DS, ECE, EEE, INF and MEC branches
Bapatla Women's Engineering College. Ph: 8332854767	AIM, CSE and ECE branches

Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener, ECET-2024. The seats of the not reported candidates will be also considered for spot admissions, if they do not report to the Principal.

BAPATLA, Date : 27-08-2024 Sd/- SECRETARY, BAPATLA EDUCATION SOCIETY.

జోసిల్ లిమిటెడ్ (ది ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్ వారి అనుబంధ సంస్థ)

Jocil

రిజిస్టర్డ్ కార్యాలయము : డోకిపర్రు 522438, గుంటూరు జిల్లా, ఆంధ్ర.
ఫోన్ : +91 98481 39135 ఇ-మెయిల్ : jocil@jocil.net వెబ్‌సైట్ : www.jocil.in
సిఐయన్ : L28990AP1978PLC002260 జియస్‌టి నెం: 37AAACJ5606L1ZF

బుక్ క్లోజర్ మరియు ఇ-ఓటింగ్ నోటీసు

కంపెనీ యొక్క 46వ వార్షిక సర్వ సభ్య సమావేశము, గురువారము, 19 సెప్టెంబరు, 2024 మధ్యాహ్నము 3.30 గంటలకు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయము వద్ద, రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఉన్న సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా, మిగతా సభ్యులకు వారి రిజిస్టర్డ్ చిరునామాలకు పుస్తక రూపములో అనుమతించిన విధానము ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 46వ వార్షిక నివేదికతో పాటు పంపిన సర్వ సభ్య సమావేశపు నోటీసులో తెలియజేసిన విషయాల నిమిత్తం జరుగును. కంపెనీ సభ్యులు క్రింద తెలిపిన విషయాలు గమనించవలెను.

1. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 91 మరియు సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 42 ప్రకారం సభ్యుల రిజిస్టర్ మరియు వాటా మార్పిడి పుస్తకాలు శనివారం, 7 సెప్టెంబరు, 2024 నుండి శనివారం 14 సెప్టెంబరు, 2024 వరకు (రెండు రోజులు కలుపుకొని) వార్షిక సర్వ సభ్య సమావేశం నిమిత్తం మూసివేయబడును.
2. వార్షిక సర్వ సభ్య సమావేశానికి హాజరై ఓటు వేసే అర్హత కలిగిన ప్రతి సభ్యునికి తన బదులుగా హాజరై ఓటు వేయడానికి ప్రాక్సీని నియమించుకొనే హక్కు ఉంది. మరియు అటువంటి ప్రాక్సీ కంపెనీలో సభ్యుడు కానవసరం లేదు. ఒక వ్యక్తి కంపెనీ మొత్తం వాటా మూలధనంలో 10 శాతానికి మించకుండా వాటాలు కలిగియున్న 50 మంది సభ్యుల తరపున మాత్రమే ప్రాక్సీగా వ్యవహరించవచ్చు. కంపెనీ మొత్తం వాటా మూలధనంలో 10 శాతానికి మించిన వాటాలు కలిగియున్న సభ్యుడు ఒక్కరిని మాత్రమే ప్రాక్సీగా నియమించుకోవచ్చు, అయితే అటువంటి వ్యక్తి మరే ఇతర సభ్యుని తరపున ప్రాక్సీగా వ్యవహరించకూడదు. పూర్తి చేసి సంతకం చేసిన ప్రాక్సీ ఫారాన్ని సమావేశం ప్రారంభమయ్యే సమయానికంటే 48 గంటల ముందు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద డిపాజిట్ చేయవలెను. కంపెనీలు మరియు సొసైటీలు మొదలగు వాటాదార్లు సమర్పించే ప్రాక్సీ ఫారాలతో పాటు సంబంధిత తీర్మానం అధికార నకలుని తప్పనిసరిగా జతచేయవలెను.
3. సర్వ సభ్య సమావేశం నోటీసుతో పాటు 46వ వార్షిక నివేదిక సభ్యులందరికీ పంపించడం 24 ఆగస్టు, 2024 నాటికి పూర్తి అయినది. నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.jocil.in లో మరియు ఇ-ఓటింగ్ ఏజన్సీ అయిన www.evotingindia.com లో అందుబాటులో ఉంచడమైనది.
4. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 44 ప్రకారం కంపెనీ సభ్యులకు, సర్వ సభ్య సమావేశంలోని తీర్మానాలపై తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా, రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం కల్పించడమైనది. అయితే ఇ-ఓటింగ్‌లో పాల్గొనడం తప్పనిసరికాదు.
5. రిమోట్ ఇ-ఓటింగ్ 16 సెప్టెంబర్ 2024 ఉదయం 9.00 గంటలకు ప్రారంభమై 18 సెప్టెంబర్, 2024 సాయంత్రము 5.00 గంటలకు ముగుస్తుంది. ఆ తరువాత ఇ-ఓటింగ్ అందుబాటులో ఉండదు.
6. ఇ-ఓటింగ్ నిమిత్తము కటాఫ్ తేదీ 13 సెప్టెంబర్ 2024. కటాఫ్ తేదీ అయిన 13 సెప్టెంబర్ 2024 నాటికి సభ్యులకున్న ఈక్విటీ వాటాల ఆధారంగా వారి ఇ-ఓటింగ్ హక్కులు పరిగణలోనికి తీసుకోవడం వలన, ఆనాటికి కంపెనీలో ఈక్విటీ వాటాలున్న సభ్యులందరూ వారి ఓటు హక్కును ఇ-ఓటింగ్ ద్వారా వినియోగించుకోవచ్చు.
7. సర్వ సభ్య సమావేశం నోటీసు పంపించడం పూర్తి అయిన తేదీ తరువాత సభ్యులై, కటాఫ్ తేదీ అయిన 13 సెప్టెంబర్ 2024 నాటికి ఈక్విటీ వాటాదారులుగా ఉన్నవారు, ఇ-ఓటింగ్ సూచనలలో తెలియజేసిన విధంగా వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఎంటర్ చేయడం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఒకవేళ వారు ఇ-ఓటింగ్ కోసం CDSL లో రిజిస్టర్ అయ్యుంటే, వారు తమ ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. వారు తమ పాస్‌వర్డ్‌ను మర్చిపోతే www.evotingindia.com లో ఉన్న "Forgot User Details/Password" ద్వారా పాస్‌వర్డ్‌ను మార్చుకోవచ్చును.
8. సర్వ సభ్య సమావేశానికి హాజరైన సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా పోల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సౌకర్యం కల్పించబడును.
9. సర్వ సభ్య సమావేశం నోటీసులో కంపెనీ వెబ్‌సైట్ www.jocil.in లో మరియు ఇ-ఓటింగ్ ఏజన్సీ వెబ్‌సైట్ www.evotingindia.com లో ఇ-ఓటు వేసే విధానం/సూచనలు తెలియజేయబడినవి.
10. ఒక్కసారి సభ్యులు వారి ఓటు హక్కు పైన తెలిపిన విధంగా ఇ-ఓటింగ్ ద్వారా వినియోగించుకుంటే సర్వ సభ్య సమావేశంలో ఆ ఓటును మార్చడంగాని లేదా పోల్ జరిగినప్పుడు వారి ఓటును మళ్ళీ వినియోగించడం గాని కుదరదు. కానీ ఆ సభ్యులు సమావేశానికి హాజరై అందులో జరిగే చర్చల్లో పాల్గొనవచ్చు.
11. ఇ-ఓటింగ్ సంబంధించిన ఫిర్యాదులకు బాధ్యులు : శ్రీ కె. రఘురామ్, సెక్రటరీ & డి.జి.యమ్ (ఫైనాన్స్) (సి.ఎఫ్.ఒ). వారిని పైన తెలిపిన అడ్రస్, ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

బోర్డు ఉత్తర్వు ప్రకారం
జోసిల్ లిమిటెడ్
జె. మురళీ మోహన్
మేనేజింగ్ డైరెక్టర్

స్థలం: డోకిపర్రు
తేదీ :27-08-2024

ఆక్రమణలు, ఫ్లెక్సీలు తొలగించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరంలో రోడ్ల మీద, మార్జిన్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఆక్రమణలను, ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, పట్టణ ప్రణాళిక దళం తమ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నగరంలో రోడ్ల ఆక్రమణలు, ఫ్లెక్సీల తొలగింపు పై పట్టణ ప్రణాళిక దళంతో నగరంలో తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన రోడ్ల మీద ఇష్టానుసారంగా ఆక్రమణలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ కి కూడా తీవ్ర ఆటంకంగా ఆక్రమణలు ఉన్నాయన్నారు. ఇక నుండి 7 రోజుల్లో రోడ్ల మీద ఆక్రమణలు, ఫ్లెక్సీలను నూరు శాతం తొలగించాలని స్పష్టం చేశారు. దళం వారీగా ప్రతి రోజు తొలగించిన వాటి వివరాలతో నివేదిక ఇవ్వాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిని విధుల నుండి తొలగించడం, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి

విశాలాంధ్ర-యడ్లపాడు : ఆపదలో ఉన్న వారిని ఆదు కోవాలని, పది మందికి చేసే మేలు మనల్ని కాపాడుతుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి కోరారు. తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం యడ్లపాడు మండలం చెంఘీజ్ ఖాన్ పేటలోని చారిత్రాత్మక వెన్నముద్దల వేణుగోపాల స్వామి ఆలయంలో వెంకటకుమారి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామి వారి ఆశీస్సుల కోసం ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. చెంఘీజ్‌ఖాన్ పేటలోని టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్‌ను వెంకటకుమారి కట్ చేశారు. వెంకటకుమారికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మూడు దశాబ్దాలుగా తమ కుటుంబాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

టాయిలెట్ ఉపయోగంలోకి తేవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు కొరిటెపాడు ఆలపాటి వెంకటరామయ్య పార్కు పక్కన ఏర్పాటు చేసిన టాయిలెట్ ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, కొరిటెపాడు ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నసాని బాజీ, కార్యదర్శి బెజవాడ శివరామకృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి కార్యాలయంలో మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల క్రితం లక్షలు వెచ్చించి టాయిలెట్స్ ఏర్పాటు చేశారని, అయితే గత కొన్ని రోజుల నుంచి టాయిలెట్ నిర్వహణ సక్రమంగా లేనందున దుర్వాసన వస్తుందని, దీనివలన అంటురోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా పార్కులో పిల్లలు ఆడుకునే వస్తువులు కొన్నింటిని మరమ్మతులు చేయించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో జి.జాలయ్య, విజయకుమార్, వై.శివారెడ్డి, కన్నసాని రాజా, కల్లూరి శేషగిరిరావు, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో తనపై జరిగిన దాడిపై బుద్ధా వెంకన్న ఫిర్యాదు

విశాలాంధ్ర-నరసరావుపేట: మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాచర్లలో ఎన్నికల పర్యవేక్షణ కోసం టీడీపీ నాయకులు బుద్దా వెంకన్న, బొండా ఉమా మాచర్ల వెళ్లారు. వారు ప్రయాణిస్తున్న కారుపై వైసిపి నాయకులు రాడ్లు, కర్రలతో దాడిచేశారు. దీంతో బుద్దా వెంకన్న, బొండా ఉమాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోయి వచ్చారు. ఈ సంఘటనపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బుద్దా వెంకన్న అన్నారు. మంగళవారం బుద్దా వెంకన్న టిడిపి నాయకులతో కలసి పల్నాడు జిల్లా కార్యాలయానికి వచ్చి నాటి సంఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2020లో మా నాయకులు చంద్రబాబు నాయుడు చెబితేనే నేను, బోండా ఉమా మాచర్లకి వెళ్ళాము. మాపై పిన్నెల్లి బ్రదర్స్ ఆకారణంగా దాడి చేశారు. ఈదాడిలో పాత్రధారి మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, సూత్రధారి పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి. మా కారుపై పెద్ద పెద్ద రాళ్లతో కొట్టి మాపై దాడి చేసిన వ్యక్తికి పిన్నెల్లి మాచర్ల మున్సిపల్ చైర్మన్ పదవి ఆఫర్ చేశారు. ప్రజల్ని భయ భ్రాంతులకు గురి చేయడానికి మాపై దాడి ఒక సంకేతం... అసాంఘిక కార్యకలాపాలు అడ్డాగా మాచర్లని పిన్నెల్లి తయారు చేశారు. మాపై దాడి చేసినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. అధికారం ఉంటే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి...లేకపోతే పిల్లి రామకృష్ణారెడ్డి. మమ్మల్ని చంపడానికి పిన్నెల్లి పథకం వేశారు. మాపై దాడి కేసులో పిన్నెల్లి మొదటి ముద్దాయి. అన్ని ఆలోచించే ఈ కేసు పెట్టాను. ఈ కేసులో నీకు శిక్ష పడే వరకూ నేను పోరాడుతానని బుద్దా వెంకన్న అన్నారు. అధికారం ఉంది కాబట్టి అప్పుడు పిన్నెల్లి తప్పించుకున్నాడు మాపై దాడి చేసి ఆ వీడియో క్లిప్పింగ్స్ కూడా వారే బయటకు వదిలారు అప్పటి ఎస్పికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. పవర్ ఉంటే ఒకలా పవర్ లేకపోతే ఒకలా ఉంటారు. పిన్నెల్లి అనే వాడు ఒక పిల్లి లాంటోడని అన్నారు. ఒక మంచి పని కోసం మమ్మల్ని చంద్రబాబు మాచర్లకి పంపారు. పిన్నెల్లి బ్రదర్స్ ప్రజాస్వామ్యంలో తిరగడానికి అనర్హుడు. పిన్నెల్లి దుర్మార్గాలను ఇప్పటికైనా పూర్తిగా అణచివేయాలని కోరుతున్నామన్నారు.

నల్ల రామారావుకు చేనేత కార్మిక సంఘం నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నల్ల రామారావు ఇటీవల రాజమండ్రిలోని కార్మిక కార్యాలయంలో కాలుజారి కిందపడి ఎముక విరిగిన సందర్భంగా వైద్యం చేయించుకుంటూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను రాజమండ్రిలోని నివాసంలో కలిసిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందారు ఆనంద ప్రసాద్, డాక్టర్ సమతం రమణ మహేష్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇన మాల శివరాం ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు సత్య పరదేశి పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రం, దేశంలోని చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. త్వరగా కోలుకోవాలని... చర్చించిన విషయాల పట్ల ముందుకు వెళ్లదామని రామారావుకు నాయకులు తెలియజేశారు.

నేటి భూ బాధితుల సదస్సు విజయవంతం చేయాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భూ దందాలకు పాల్పడిన వారి నుంచి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ పోరంబోకు, చెరువు పోరంబోకు, అసైన్డ్ భూములను ఆక్రమించుకుని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న విజయవాడ దాసరిభవన్‌లో జరిగే భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలోని ప్రగతినగర్‌లో మంగళవారం రాష్ట్ర సదస్సు జయప్రదానికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలోని భూ పోరాట ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున సదస్సులో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రగతి నగర్ ఆరో బ్లాక్ కార్యదర్శి అప్పమ్మ, విజయమ్మ, ముంతాజ్, రమణమ్మ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

29న గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు, కవిసమ్మేళనం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా రచయితల సంఘం, అవగాహన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు అరండల్‌పేట కుబేర టవర్స్‌లోని అవగాహన సంస్థ కార్యాలయంలో గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు జరుగుతాయని గుంటూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని, అవగాహన సంస్థ కార్యదర్శి కొండ శివరామి రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలియచేసారు. ప్రముఖ రచయిత, సరస్వతి పుత్ర డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగుభాషకు గిడుగు రామమూర్తి చేసిన విశిష్ట కృషిని తెలియచేస్తారన్నారు. అనంతరం రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో రెండు ఉత్తమ కవితలకు నగదు పురస్కారం అందించడం జరుగుతుందన్నారు. కవులు, కవయిత్రులు, సాహిత్యాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఇసుక కోసం పడిగాపులు

విశాలాంధ్ర-తాడేపల్లి: ప్రభుత్వం తీసుకొస్తామన్న ఉచిత ఇసుక విధానంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న ధరకు, ప్రస్తుతం ప్రభుత్వం సరఫరా చేస్తున్న ధరకు పెద్ద తేడా లేదని అటు నిర్మాణదారులతో పాటు వాహన యజమానులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇసుక టోకెన్లు తీసుకోవడానికే 3 రోజుల సమయం వెచ్చించాల్సి వస్తుందని వాపోతున్నారు. తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆన్లైన్ బుకింగ్ కోసం రోజుల తరబడి పడిగాపులు కాయడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల తాము మూడు రోజులు పని దినాలు నష్టపోవాల్సి వస్తుందని లారీ యజమానులు వాపోతున్నారు. ఆన్లైన్లో లారీ ఇసుకకు రూ.2500 చెల్లించాల్సి వస్తుందని చెబుతున్నారు. అక్కడ నుంచి జిల్లాలో ఏర్పాటు చేసిన తాళ్లాయపాలెం, వెంకటపాలెం రెండు రీచ్లకు వెళ్లి ఇసుక తెచ్చుకోవాల్సి వస్తుందని తెలిపారు. డ్రైవర్ ఇందుకోసం వినియోగిస్తే ఒక లారీ ఇసుక రీచ్ నుంచి బయటకు రావడానికి మూడు రోజుల సమయం పడుతుందని, దీని వల్ల డ్రైవర్కే రూ.3 వేలు చెల్లించాల్సి వస్తుందని ఓనర్లు చెబుతున్నారు. లారీ ఇసుక వినియోగదారుడికి వెళ్లే సరికి రూ.7500 నుంచి రూ.8 వేల వరకు వసూలు చేయాల్సి వస్తుందని తహశీల్దార్ కార్యాలయం వద్ద లారీ డ్రైవర్లు వాహనదారులు అంటున్నారు. ఇసుక ధరలు గత ప్రభుత్వం మాదిరిగానే ఉన్నాయని పెద్దగా తేడా కనిపించడంలేదని వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ కావడం నదులకు పెద్దఎత్తున వరద రావడంతో జిల్లాలో మరిన్ని రీచ్లు పెరగడానికి అవకాశం లేకుండా పోయిందని అధికారులు చెబుతున్నారు. అధికారులు చెప్పిన దాని ప్రకారం వచ్చే నవంబర్ వరకు ఉచిత ఇసుక లేనట్టేనని భావిస్తున్నారు. అప్పటి వరకు ధరలు ఇలానే ఉంటాయని అటు వినియోగదారులు, ఇటు వాహన యజమానులు కూడా భావిస్తున్నారు.

KITS AKSHAR INSTITUTE OF TECHNOLOGY
(Formerly Guntur Engineering College)
Approved by AICTE
Affiliated to JNTUK
Accredited with "A" Grade by NAAC
EAPCET Code: KITG
NH-16, Opp. Katuri Medical College, Yanamadala, Guntur - 522 019
M: 99517 13366, 99089 78444, 98669 53399, 90300 89039
website: www.kitsakshar.ac.in
ECET-2024 SPOT ADMISSIONS
Spot admissions shall be conducted for B.Tech-2nd Year (LATERAL ENTRY) courses for the vacancies in the branches mentioned below on 29-08-2024 Thursday at 10.00AM in College Vampus, as per the guidelines of the Convenor, APECET-2024.
B.Tech - ECE, CSE, CSE (DS) & CSE (AIML)
Sd/- PRINCIPAL

CHANGE OF NAME
I, GHATTAMANENI SREENIVASA RAO (Old Name), S/o. GHATTAMANENI MALLESWARA RAO, Resident of Flat No.403, Yaganti Pearl Apartments, Brindavan Gardens, 7th Lane, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name as GHATTAMANENI SRINIVASA RAO (New Name) S/o. GHATTAMANENI MALLESWARA RAO. Hereafter my name is known as GHATTAMANENI SRINIVASA RAO (New Name) S/o. GHATTAMANENI MALLESWARA RAO.

కృష్ణాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : కృష్ణాష్టమిని పురస్కరించుకొని మంగళగిరి పట్టణం ఇందిరా నగర్‌లో గల కృష్ణాలయంలో మంగళవారం కృష్ణుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదానం నిర్వహించారు. ప్రత్యేకించి దేవాలయానికి వచ్చిన ప్రతిఒక్కరికి కృష్ణుడు ఆశీర్వాదాలు అందించారు. గత కొంతకాలంగా వివాదంలో ఉన్న కృష్ణుడు గుడి కృష్ణాష్టమి సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించు కోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని తిరుపతయ్య, తుళ్ళిమిల్లి రామకృష్ణ, భోగి కోటేశ్వరరావు, చింకా మహేష్, తాడిబోయిన సుబ్బారావు, వెంకటేశ్వరరావు, తోట శ్రీను, శివశంకర్, సుబ్బారావు, శ్రీను రామయ్య, నల్ల గొర్ల శ్రీరామకృష్ణ, సురేష్, చిన్ని రామారావు, దొడ్డ శ్రీను, దేవర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాపుల తనిఖీ

విశాలాంధ్ర-నరసరావుపేట: మండలంలోని ఎరువుల దుకాణంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడీఏ మస్తానమ్మ మంగళ వారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారులు ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఎరువుల దుకాణదారులందరు కూడా ఓ ఫామ్ కలిగి ఉండాలని, ఎరువుల షాపులు యజమానులు తప్పనిసరిగా ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని. కొన్ని షాపుల్లో ఈ పాస్ మిషన్‌లలో తేడాలు గమనించి స్టాప్ సేల్స్ ఇచ్చారు. ఎరువుల షాపులు యజమానులు అందరు షాపుల్లో స్టాక్ బోర్డు పర్టికులర్స్, ధరలు తప్పనిసరిగా బోర్డు మీద రాయాలి లేకుంటే దుకాణం సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

హామీల అమలులో ముందడుగు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు అవ్వకుండానే హామీల అమలులో ముందడుగు వేస్తుందని, ప్రజా రంజక పాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వైసీపీ పాలనకు కూటమి పాలనకు మధ్య వైవిధ్యం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఐదేళ్లపాలనలో వ్యవస్థలన్నీ నాశనంచేసి అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చారని ఇప్పుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఇతర మంత్రులు తమ శక్తులన్నీ ధారపోస్తున్నారన్నారని వెల్లడించారు.

యుద్ధప్రాతిపదికన సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరంలో వాటర్ ఎనాలసిస్ పెండింగ్ సర్వే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో సర్వే నిర్వహణపై ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఆస్తి పన్నుకు, నీటి పన్ను అనుసంధానం వాటర్ ఎనాలసిస్ పెండింగ్ సర్వే వార్డ్ సచివాలయాల వారీగా ఆర్‌ఐలు, ఏఈలను వివరాలు అడిగి తెలుసుకొని, మిగిలి ఉన్న సర్వేని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి నీటి కుళాయి అందించే లక్ష్యంగా ఇంటింటి సర్వే చేస్తున్నారని, నగరంలో ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి అందించడం నగరపాలక సంస్థ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

ఏఐటీయూసీ సమ్మేళనాలు జయప్రదం చేయాలి: బూదాల

విశాలాంధ్ర-వినుకొండ: సెప్టెంబర్ 1,2,3 తేదీల్లో విశాఖ పట్నంలో జరుగనున్న ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని మంగళవారం వినుకొండ శివయ్య భవన్ ఏఐటీయూసీ ఆఫీస్‌లో ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సంపెంగుల అబ్రహం రాజు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాస రావు మాట్లాడుతూ. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికుల హక్కులను కాలరాయటమే ధ్యేయంగా పని చేస్తూ ప్రభుత్వ రంగ సమస్యలన్నిటిని ప్రైవేటుపరం చేస్తుండటంతో లక్షల మంది కార్మికులు, ఉద్యోగులు వీధులు పాలవుతున్నారని విమర్శించారు. 44వ కార్మిక హక్కులను నాలుగు కార్మిక కోడ్లుగా కుదించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సమ్మె హక్కు లేకుండా చేయటం దుర్మార్గమని అన్నారు. స్కీం వర్కర్లు, ఆషా, అంగనవాడి, మధ్యాహ్న భోజనం, స్వచ్ఛభారత్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అనేకసార్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ఫలితం లేదని బూదాల మండిపడ్డారు. ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలతో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు బూదాల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచపూడి ఏసుపాదం, పచ్చిగొర్ల ఏసు, సుబేదార్, యూనుస్, కొప్పరపు మల్లికార్జున, కత్తి నవీన్, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సోమవరపు దావీదు, ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర-వినుకొండ: ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. స్టాప్ దయరియా ప్రోగ్రాం సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో టి.వీరభద్రాచారి మాట్లాడుతూ విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యంగా ఉండాలని, డయేరియాను అరికడదామని అన్నారు. నీరు నిలవకుండా చూడాలి. వాగుల్లో, చెరువుల్లో, బోరింగ్ పంపు నీరు వాడే ముందు వాటిని పరిశుభ్రంగా క్లోరినేషన్ చేసిన నీటిని కాచి చల్లార్చి తాగాలని, కంటికి కనబడని సూక్ష్మజీవులు మన తోనే జీవిస్తున్నాయని, వాటి నుండి జాగ్రత్త పడాలంటే పరిశుభ్రత అవసరమని అన్నారు. డాక్టర్ బి రామా నాయక్ ప్రతి ఒక్కరూ కడుపునొప్పి వచ్చినప్పుడు కడుపులో వికారం మొదలగు సూచనలు కనిపిస్తే, నీరసంగా ఉంటే ఓఆర్ఎస్ ప్యాకెట్స్ వాడాలని వెంటనే ఏఎన్ఎం ఆశ వర్కర్స్ ను కలిసి టాబ్లెట్స్ వాడాలని తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినకూడదని ఈగలు, దోమలు వాలిన పదార్థాలు తింటే వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పి ప్రభాకర్ రావు, విద్యార్థిని విద్యార్థులు, టీచర్స్, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, ఆశ వర్కర్స్, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్గానిక్ సాగుకు జీవామృతం ముఖ్యం

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఆర్గానిక్ సాగుకు జీవా మృతం ముఖ్యమని జీవశాస్త్ర ఉపాధ్యాయులు యక్కంటి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని 75త్యాళ్లూరు జడ్పీ హైస్కూల్‌లో జీవామృతం తయారీ, వాడే విధానంపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. జీవామృతం తయారీకి 10 కిలోల ఆవుపేడ, పది లీటర్ల ఆవు మూత్రం, శనగపిండి, రెండు కిలోల బెల్లం, ఒక కిలో మట్టి, 200 లీటర్ల నీరు కలిపి బాగా కలియ తిప్పాలని తెలిపారు. విధానాన్ని విద్యార్థులతో చేయించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండుసార్లు కలియ తిప్పాలని, ఈ విధంగా ఐదు, ఆరు రోజులు చేశాక జీవామృతం వాడకానికి తయారు అయినట్టు తెలిపారు. మొక్కలకు భూమిలో అందించడం ద్వారా పోషకాలు అందుతాయని, పైరు పైన పిచికారీ వల్ల క్రిమి సంహారకం జరిగి మొక్కలు బాగా ఎదుగుతాయని తెలిపారు. ఈ విధానం వల్ల పురుగు మందుల అవశేషాలు లేకుండా ప్రకృతి పద్ధతిలో పంటలు పండించడం ఆరోగ్యదాయకం అని వారు తెలిపారు. జీవామృతం ఉపయోగించి పాఠశాలలో ఆకు కూరలు, కాయ కూరలు పండిస్తున్నట్లు హెచ్ఎం అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రమేష్, కోటేశ్వర రావు, పిడి అరుణశ్రీ, బాలకృష్ణరెడ్డి, పిసి చైర్మన్ గంటా పున్నారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయకీలాద్రిపై కృష్ణాష్టమి

విశాలాంధ్ర-తాడేపల్లి: పరమహంస పరివ్రాజకులు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి మంగళాశాసనములతో జిగర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు ఆధ్వర్యంలో విజయకీలాద్రి దివ్యక్షేత్రముప శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగింది.రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామికి అభిషేకం, సామూహిక శ్రీమద్ భగవద్గీత పారాయణం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, అష్టోత్తర శతనామార్చన, క్షీరతర్పణం, శ్రీకృష్ణ అవతార వైభవం, విశేష ప్రసాద నివేదన, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి, విశేషంగా ఉట్టికొట్టే కార్యక్రమంతో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ కృష్ణ ఆలయ యజమానులు డాక్టర్ ముక్కాముల అప్పారావు, చిన్మయ విజయ పాల్గొని శ్రీ కృష్ణ పెరుమాళ్ళకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

ఉపాధ్యాయురాలి కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

విశాలాంధ్ర-తాడేపల్లి : జెడ్పి హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులు గత రెండు మూడు రోజులుగా రోడ్డుపై వినూత్న నిరసన చేస్తున్నారు. మా ఉపాధ్యాయురాలను మా పాఠశాల నుండి బదిలీ చేయవద్దంటూ ఆమె ఉంటేనే మేము పదో తరగతి పాస్ అవుతామని చెబుతున్నారు. హైస్కూల్లో పదో తరగతికి సోషల్ పాఠాలను బోధించే ధూళిపాళ్ళ పద్మజను వేరే హైస్కూల్‌కు బదిలీ చేశారు. కానీ పాఠశాలలోని విద్యార్థులు మాత్రం మాకు మా ఉపాధ్యాయురాలు కావాలని ఆమె ఉంటేనే మేము పదవ తరగతి పాస్ అయి ముందు తరగతులకు వెళ్తామని ఆందోళన నిర్వహించారు. టీడీపీ ఆఫీస్‌కి వెళ్లి మరి మా టీచర్‌ను మాకే ఉంచాలని అడిగామని, కానీ మమ్మల్ని ఎవరూ పట్టించుకోవట్లేదు అని ఆమె లేకపోతే మేము సరిగ్గా చదవలేమని రోడ్డుపై మాకు న్యాయం కావాలంటూ ప్లకార్డులతో వినూత్న నిరసన తెలిపారు.

కెనాల్లో దూకి యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-పిడుగురాళ్ళ : జూలకల్లు బ్రాంచ్ కెనాల్‌లోకి దూకి మంగళవారం మనీషా అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. జూలకల్లు గ్రామ దళిత యువతి తన తండ్రి పేరు మీద రేషన్ షాప్ ఉండగా అతను మరణించటంతో ఆ షాపును నిర్వహిస్తూ జీవనం సాగిస్తుంది. సార్వత్రిక ఎన్నికలు అనంతరం కొందరు వ్యక్తులు రేషన్ షాపును వదిలేయాలని, లేదంటే రూ.70 వేలు ఇవ్వాలంటూ బెదిరించారు. మనీషా తండ్రి పేరు మీద ఉన్న షాపు ఇవ్వడం ఇష్టం లేక సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వివరాలు తెలుసుకున్న పిడుగురాళ్ల పోలీసులు మనీషా కోసం జూలకల్లు బ్రాంచ్ కెనాల్ నందు వెతుకులాట ప్రారంభించారు.

బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యంతో రైతులకు అధిక వడ్డీలు

విశాలాంధ్ర-శావల్యాపురం : బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్య ధోరణి కారణంగా శావల్యాపురం మండలం వేల్పూరులోని స్టేట్ బ్యాంక్ నందు పంట రుణాలు తీసుకొన్న రైతులు అధిక మొత్తంలో వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివరాలలోని వెళితే 2023-24 ఆర్థిక సంవత్సరంలో వేల్పూరుకు చెందిన 205 మంది రైతులు గ్రామంలోని స్టేట్ బ్యాంక్ నందు పంటరుణాలు తీసుకొన్నారు. ఏడాది గడవక ముందే తీసుకొన్న రుణాలకు ఇటీవల వడ్డీలు చెల్లించి రుణాలు రెన్యువల్ చేయాలని బ్రాంచ్ మేనేజర్‌ను కోరారు. బ్రాంచ్ మేనేజర్ రైతుల వద్ద వడ్డీలైతే కట్టించుకొన్నాడే గానీ రుణాలను రెన్యువల్ చేయకుండా వదిలేశాడు. దాంతో రైతులు 60పైసలు వడ్డీ కట్టాల్సి ఉండగా 90పైసలు పైబడి వడ్డీ కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో పాటు ఏడాదిలోపు రుణాలు చెల్లించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే 33 పైసలు వడ్డీ రాయితీని కూడా రైతులు నష్టపోయారు. అంతలో బ్యాంక్ మేనేజర్ కూడా బదిలీకావడంతో రైతులకు ఏంచేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. కొందరు రైతులు స్టేట్ బ్యాంక్ రీజినల్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. రైతులు కొత్తగా వచ్చిన బ్రాంచ్ మేనేజర్ను కలువగా రీజినల్ అధికారులకు విషయాన్ని తెలియజేశామని, వారి ఆదేశాల మేరకు తదు పరి చర్యలు తీసుకొంటామన్నారు. బ్యాంక్‌లోని సిబ్బంది కూడా ఖాతాదారులతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వివిధ సేవల నిమిత్తం బ్యాంక్‌కి వెళ్ళిన ఖాతాదారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని స్థానికులు వాపోతు న్నారు. బ్యాంక్ ప్రక్కనున్న ఏటీఎం మిషన్ మరమ్మత్తులకు గురై మూడునెలలు గడుస్తున్నా ఇంతవరకు పట్టించుకోక పోవడంతో నగదు తీసుకొనేందుకు ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంక్ ఖాతాలో రోజుకు రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తీసుకోవడానికి వీలులేదని నిబంధనలు పెడుతున్నారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా ఖాతాదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా, పొన్నూరు మం. మన్నవ గ్రామ కాపురస్తులు **అన్నవరపు రామకుమారి, భర్త. మద్ది కృష్ణచైతన్య** గారికి తమ తల్లి ద్వారా పసుపు, కుంకుమ కింద ఇవ్వబడిన **డాక్యుమెంట్ నెం: 704/2016** మన్నవ గ్రామ **సర్వే నెం. 142-1 లోని య. 1.11 సెంట్లు** వ్యవసాయ మాగాణి భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు మన్నవ నుండి పొన్నూరు వస్తుండగా నాగేంద్రస్వామి పుట్టలోపు పోయినవి. దొరికిన వారు సంప్ర:**9553352502**

KITS AUTONOMOUS | KKR & KSR Institute of Technology and Sciences
Approved by AICTE | Permanently Affiliated to JNTUK, Kakinada
Accredited with "A" Grade by NAAC | Accredited by NBA
Vinjanampadu (V), Vatticherukuru (M), Guntur - 17.
Ph: 0863-2286666, 77, 88, 99 | Email: principal@kitsguntur.ac.in

SPOT ADMISSIONS FOR LATERAL ENTRY SEATS - 2024

A few left over/not reported/dropout vacant seats in CSE, CSE (AI), CSE (DS), ECE, EEE, IT courses are available for institutional spot admissions. Spot Admissions will be conducted for the vacant seats on 28-08-2024, Wednesday at 10.00AM. Candidates who have not taken admission in any college so far are eligible for spot admission. Admissions will be made as per the guidelines of Convenor, APECET - 2024.
Candidates admitted under Spot Admissions are not eligible for Fee Reimbursement.
Date: 27-08-2024 PRINCIPAL

స్మార్ట్ మీటర్లపై 29న రౌండ్ టేబుల్

విశాలాంధ్ర- చిలకలూరిపేట: విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజల మీద భారాన్ని మోపెందుకు సిద్ధపడుతుందని సీపీఐ ఇన్చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, సీపీఎం పట్టణ కార్యదర్శి పేరు బోయిన వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల అంశంపై ఆగస్టు 29వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్నార్జీ సెంటర్లో ఉన్న సీపీఐ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, రాజకీయ, దళిత, బహుజన, గిరిజన, విద్యార్థి, యువజన, రైతు, కార్మిక, మహిళ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు బొంతా భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు జాఫర్‌కు సన్మానం

విశాలాంధ్ర- చిలకలూరిపేట: సెయింట్ చార్లెస్ పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు షేక్ జాఫర్‌కు 2024 సంవత్సరానికి గాను జాతీయ ప్రతిభా పురస్కారం అందుకోవటం ఉపాధ్యాయ వృత్తికి చాలా గర్వకారణం అని, స్థానిక ప్రైవేటు ఉపాధ్యాయులు అన్నారు. గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా సెయింట్ చార్లెస్ పాఠశాలలో జాఫర్‌ను ఘనంగా సన్మానించారు. జాతీయ ప్రతిభ పురస్కారం అందుకోవటం మరింత బాధ్యత పెంచుతుందని జాఫర్ అన్నారు. అభినందించిన వారిలో రాధిక, దయమ్మ, వెంకటరమణ, రహీం, ఆదినారాయణ, ఆల్బిన్ తదితరులు ఉన్నారు.

రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లో చేసుకోవాలి: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ రెన్యువల్, కొత్త రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్ విధానంలో మాత్రమే జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డీఎంహెచ్ఓ)అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మీ పేర్కొన్నారు. అలాగే సంబంధిత డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రతి 5 సంవత్సరాలకు తప్పని సరిగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. రిజిస్టర్ చేయించుకోకుండా నడుపుతున్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పీసీపీ ఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకొని ఆ సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.

ఏఐటీయూసీ సమ్మేళనాలు విజయవంతం చేయాలి : కాసా రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ మహానగరంలో జరుగుతున్న ఏఐటీయుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలకు చిలకలూరిపేట ఏఐటీయూసీ తరుపున రూ.10వేలను కాసా రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక బడా కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రుణాలను మాఫీ చేశారన్నారని, దేశ సంపద కొందరు కార్పొరేట్ల చేతుల్లోనే ఉందన్నారు. కష్టజీవులు సంపదను సృష్టిస్తే, కార్పొరేట్ శక్తులు లక్షల కోట్లు కూడబెట్టుకుంటున్నాయని మండి పడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడైనా ఎన్డీఏ ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. 44 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిన బీజేపీ వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ మాట్లాడుతూ కోట్లాదిమంది అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ స్కీం ఉద్యోగులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని సంఘం పెట్టుకునే హక్కు తిరస్కరించబడిందన్నారు. బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ టెలికం రైల్వే అన్నిటిలో విదేశీయ పెట్టుబడులు ఆహ్వానిస్తున్నారని ఇలాంటి తరుణంలో కార్మికులు సంఘటితంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు పేలూరి రామారావు, తాపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసా సాంబయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు తూబాటి సుభాని, మోటార్ రీ వైండింగ్ సంఘం అధ్యక్షుడుమొహమ్మద్ షరీఫ్, సీపీఐ నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్ సింగ్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా లోని అచ్చంపేట మండలం మాదిపాడు వద్ద గల ఇసుక స్టాక్ పాయింట్‌ను కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు బుధవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేసారు. స్టాక్ పాయింట్ వద్ద పరిశీలనా అనంతరం అక్కడి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ మాదిపాడు వద్ద ఉన్న స్టాక్ పాయింట్ నిర్వహణ ఎలా ఉందని ఈ రోజు సందర్శించటం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్ వద్ద ముదస్తూ బిల్లులు లేకుండా లోడింగ్ చేయడం జరుగదని, అనుమతి లేని వాహనాలు స్టాక్ పాయింట్ వద్ద ఉండకూడదన్నారు. సీరియల్ ప్రకారం లోడింగ్ చేయాలనీ లోకల్ ప్రయార్టీ అని రూల్స్‌కు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వాళ్ళపై కేసు ఫైల్ చేయమని పోలీస్ వారికీ సూచనలు ఇచ్చామన్నారు. సచివాలయంలో బిల్ పేమెంట్ చేసి లోడింగ్ పాయింట్ కీ రావాలని వాహనదారులకు సూచించారు. సచివాలయంలో బిల్లులు కాకుండా ఎటువంటి లోకల్ స్లిప్స్‌తో లోడింగ్ జరిగిన వారిపై డిపార్మెంట్ పరమైన చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలో ఇసుక కొరత లేదని, కొత్తగా డీ-సిల్టింగ్ పాయింట్లను గుర్తించడము జరిగిందన్నారు. అక్రమంగా ఇసుకను డంప్ చేసి బ్లాక్ మార్కెట్లో అమ్మకం నిషేదమని అలా ఎవరైనా అక్రమాలకూ పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక తరలింపులో అవకతవకలు లేకుండా సారిన కొలతలతో పైన టార్పాలిన్‌తో కవర్ చేసి తరలించాలన్నారు. జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇసుక పాయింట్ లవద్ద ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాయింట్ వద్ద క్యూ లైన్ పద్ధతి, అక్రమ ఇసుక రవాణా నిరోధించే ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో రెవిన్యూ డివిజనల అధికారి మురళి, భూగర్భ, గనుల శాఖ సహాయ సంచాలకులు నాగిని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మిక ర్యాలీ జయప్రదం చేయాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు సెప్టెంబర్ 1, 2, 3 తేదీ లలో విశాఖపట్నంలో జరుగనున్నాయని, ఈ సంద ర్భంగా 3వ తేదిన జరిగే కార్మిక ర్యాలీలో గుంటూరు నగరం నుంచి మున్సిపల్ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలోని స్తంబాలగరువు శానిటరీ డివిజన్ కార్యాలయం వద్ద మంగళవారం మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మిక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 చట్టాలను కొనసాగించాలని, మోదీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని, అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం జరుగుతున్న నేపథ్యంలో జరిగే ప్రదర్శలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాణికల సుబ్బారావు, గ్యార శివ, అంకాలమ్మ, అలివేలు, వెంకటరత్నం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ షమ సుల్తానకు 'అప్రిసియేషన్ అవార్డు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సోలాపూర్‌లోని ఒబెరాన్ హోటల్ నందు ఈ నెల 25న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సోలాపూర్ అబ్‌స్టెట్రిక్ గైనకాలజికల్ సొసైటీ (ఎస్ఓజీఎస్)ప్రెసిడెంట్ డాక్టర్ నీతా ఘటే, హానరబుల్ సెక్రటరీ డాక్టర్ అమృత కుంతేకర్‌ల ఆధ్వర్యంలో 'ఎడాల్‌సెంట్ అండ్ సెక్సువల్ హెల్త్ వర్క్ షాపు జరిగింది. వివిధ దేశాల నుంచి 150 మంది గైనకాలజిస్టులు, సైకియాట్రిస్టులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్‌కు స్పీకర్ అండ్ మోడరేటర్‌గా గుంటూరు హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, యువ నారీ హెల్త్ కేర్ ఫౌండర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన పాల్గొని 'ఇన్‌ఫెర్టిలిటీ అండ్ సెక్సువల్ డిస్ఫంక్షన్‌పై ప్రసంగించారు. దీనిపై అద్భుతమైన ప్రసంగాన్ని అందించినందుకు గాను సోలాపూర్ అబ్‌స్టెట్రిక్ గైనకాలజికల్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ నీత ఘటే, హానరబుల్ సెక్రటరీ డాక్టర్ అమృత కుంతేకర్ డాక్టర్ షమ సుల్తానకు 'అప్రిసియేషన్ అవార్డు' అందజేశారు. ఈ అవార్డు తీసుకున్నందుకు గుంటూరు నగరంలోని ప్రముఖ డాక్టర్లందరూ డాక్టర్ షమ సుల్తానకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ దోషి, డాక్టర్ మదన్ కాంబ్లే, డాక్టర్ రచన జాజు, డాక్టర్ మినాల్, డాక్టర్ కిరణ్ సర్డా, డాక్టర్ పారుల్ సాజి, డాక్టర్ రాహుల్ రెడ్డి, డాక్టర్ ప్రసన్న కథావ్ కర్ తదితరులు పాల్గొన్నారు.

భూబాధితుల సదస్సు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: ఆజాద్ నగర్ కాలనీ కొమరం భీమ్ డివిజన్ శాఖ సమావేశం పి.వెంకటేశ్వర్లు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం శాఖలో ఉన్న సభ్యులందరూ పనిచేయాలని అలాగే ఈనెల 28వ తారీకు విజయవాడలో జరుగుతున్న భూ బాధితుల రాష్ట్ర సదస్సులో మన కాలనీలో ఉన్న ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జకరయ్య, వెంకటేశ్వర్లు, మస్తాన్ వలి, కొండలు, భాస్కర్, జయంతి, వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి: ఎమ్మెల్యే నసీర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. క్రీడల ద్వారా పిల్లలు మరింత చురుగ్గా చదువుల్లో రాణిస్తారని తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక బీఆర్ స్టేడియంలో మంగళవారం ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ క్రీడలో దేశాన్ని ప్రపంచంలోనే ఉన్నత స్థాయిలో నిలిపిన ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, తల్లిదండ్రులు విద్యార్థులకు చదువుల్లో ర్యాంకులతో పాటు క్రీడల్లోనూ మంచి నైపుణ్యత ఉండాలని కోరుకోవాలన్నారు. విద్యార్థులు ఏదో ఒక క్రీడలో రాణించే విధంగా తగిన శిక్షణ అందించాలని, వారే రేపు రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చే క్రీడాకారులుగా నిలుస్తారని అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీఆర్ స్టేడియాన్ని మరింత అభివృద్ధి చేసి క్రీడలను మరింత ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యల్లావుల అశోక్, మీరావలి, డీఎస్ఓ నరసింహారెడ్డి, జాగర్లమూడి శ్రీనివాస్, రియాజ్, ఏల్చూరి కిరణ్, వంగర ఏడుకొండలు, ఐల శీను, కలాం తదితరులు పాల్గొన్నారు.